జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | ఆదివారం 30 ఆగస్టు 2026 | సంపుటి : 17 | సంచిక : 51 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

## తాండూరు రాజకీయాల్లో

# పెను మార్పులు రానున్నాయా



- 33 శాతం మహిళా రిజర్వేషన్ తో కొత్త సమీకరణాలు
- మహిళా ప్రాతినిథ్యంపై యువతలో పెరుగుతున్న మక్కువ
- తాండూరు రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలనే డిమాండ్
- స్థానికులకే రాజకీయ అవకాశాలు ఇవ్వాలంటున్న ప్రజలు



తాండూరు అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయాల్లో రానున్న రోజుల్లో పెను మార్పులు చోటుచేసుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో తాండూరు నియోజకవర్గంలోనూ మహిళా ప్రాతినిథ్యంపై చర్చ ఊపందుకుంటోంది. ఇప్పటివరకు తాండూరు రాజకీయాల్లో పురుషుల ఆధిపత్యమే ఎక్కువగా కొనసాగిందనే అభిప్రాయం స్థానికంగా ఉంది. అయితే మారుతున్న రాజకీయ పరిస్థితులు, మహిళల విద్య, ఆర్థిక స్వావలంబన, సామాజిక చైతన్యం, యువతలో వచ్చిన ఆలోచనా మార్పులతో ఇకపై మహిళలకు కూడా రాజకీయాల్లో కీలక అవకాశం ఇవ్వాలనే ..

## గ్రామాల అభివృద్ధికి

# కేంద్రం పెద్దపీట




- చేవెళ్లకు రూ.5.46 కోట్ల ఎంపీ ల్యాడ్స్ నిధులు
- రోడ్లు, డ్రైనేజీ, తాగునీటికి ప్రాధాన్యం
- ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

## ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు

# సామాజిక బాధ్యతపై అవగాహన అవసరం

**శేరిలింగంపల్లి,ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):**రోహిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ ఎం డి సి హైదరాబాద్ మారతాన్ -- 2026లో భాగంగా 5 కె రన్ విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో ముగిసింది. హెచ్ఐసిసి నుంచి హైటెక్ వరకు నిర్వహించిన ఈ పరుగు కార్యక్రమంలో సుమారు 6,100 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ పరుగు కార్యక్రమాన్ని రన్ ఫర్ ఏ కేస్ అనే సందేశంతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నప్పటికీ, నిర్వాహకులు మరియు పోలీసు సిబ్బంది సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా





- డిల్లీ సంచులు మోసే సిఎం రేవంత్ రెడ్డికి విద్యార్థులకు పిజులు చెల్లించే చిత్తశుద్ధి లేదు
- చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్
- ఫీజు బకాయి -- బీజేపీ లదాయి పేరుతో శంషాబాద్ లో జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ నిరసన దీక్ష
- సాయంత్రం జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమణ చేయించిన మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

## పెండింగ్ లో ఉన్న 15 వేల కోట్ల

# ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి

**రాజేంద్రనగర్, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** పెండింగ్ లో ఉన్న 15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది పేద విద్యార్థులకు విడుదల చేయాల్సిన 15 వేలకోట్ల ఫీచ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు చేపట్టిన నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు పాల్గొన్న చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు జిల్లా పార్టీ ఇంఛార్జి రఘునాథ్ జీ, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్, మాజీ అధ్యక్షుడు సేవెళ్ళ మహేందర్ పాల్గొని సంఘీభావం తెలిపి మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని అన్నారు. ఎన్నికలలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుదన్నారు అమలకు సాధ్యమని హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను రైతులను

## సర్వే నంబర్ 151లో

# ప్రభుత్వ హెచ్చరిక బోర్డు

- నిర్మాణాలు కొనసాగిస్తే క్రిమినల్ కేసులు
- దీప్తిశ్రీనగర్‌లోని చెరువు సర్కారీ శికం భూమిపై రెవెన్యూ అధికారుల చర్య
- తెలంగాణ భూఆక్రమణ చట్టం--1905 కింద కేసులు తప్పవన్న తహసీల్దార్
- నిర్మాణాన్ని తొలగించి మొత్తం భూమిని స్వాధీనం చేసుకోవాలని 'జనం కోసం' డిమాండ్



# తాండూరు రాజకీయాల్లో పెను మార్పులు రానున్నాయా


**33 శాతం మహిళా రిజర్వేషన్ తో కొత్త సమీకరణాలు**

**మహిళా ప్రాతినిథ్యంపై యువతలో పెరుగుతున్న మక్కువ**

**తాండూరు రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలనే డిమాండ్**

**స్థానికులకే రాజకీయ అవకాశాలు ఇవ్వాలంటున్న ప్రజలు**





**తాండూరు, ఆగస్టు 28, ప్రజా జ్యోతి** :-తాండూరు అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయాల్లో రానున్న రోజుల్లో పెను మార్పులు చోటుచేసుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో తాండూరు నియోజకవర్గంలోనూ మహిళా ప్రాతినిథ్యంపై చర్చ ఊపందుకుంటోంది. ఇప్పటివరకు తాండూరు రాజకీయాల్లో పురుషుల ఆధిపత్యమే ఎక్కువగా కొనసాగిందనే అభిప్రాయం స్థానికంగా ఉంది. అయితే మారుతున్న రాజకీయ పరిస్థితులు, మహిళల విద్య, ఆర్థిక స్వావలంబన, సామాజిక చైతన్యం, యువతలో వచ్చిన ఆలోచనా మార్పులతో ఇకపై మహిళలకు కూడా రాజకీయాల్లో కీలక అవకాశం ఇవ్వాలనే డిమాండ్ బలపడుతోంది. మహిళా రిజర్వేషన్‌తో కొత్త ఆశలు రేపుతున్నాయి. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే అంశం ఇప్పటికే జాతీయ రాజకీయాల్లో కీలక అంశంగా మారింది. మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయడానికి నియోజకవర్గాల పునర్విభజనతో అనుసంధానం ఉన్నందున దీనిపై కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో చర్చ కొనసాగుతోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను తక్షణమే అమలు చేయాలని మద్దతు ప్రకటించారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాండూరు నియోజకవర్గం మహిళలకు కేటాయిస్తే స్థానికంగా అనేక మంది మహిళా నాయకురాలు రాజకీయంగా తెరపైకి వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.

**"మహిళలకు అవకాశం ఇవ్వాలి"**

తాండూరు ప్రాంతంలో రాజకీయంగా చురుకుగా ఉన్న మహిళలు తమకు కూడా అసెంబ్లీ స్థాయిలో ప్రాతినిథ్యం కల్పించాలనే ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణం వరకు మహిళలు స్థానిక సంస్థల్లో ఇప్పటికే వివిధ పదవుల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

పంచాయతీలు, మున్సిపాలిటీలు, సహకార సంఘాలు, మహిళా సంఘాలు తదితర రంగాల్లో పనిచేసిన అనుభవం ఉన్న మహిళలకు అసెంబ్లీ రాజకీయాల్లో కూడా అవకాశం కల్పిస్తే ప్రజా సమస్యలను మరింత సమర్థవంతంగా ప్రస్తావించే అవకాశం ఉంటుందని మహిళా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**స్థానికులకే అవకాశం ఇవ్వాలనే డిమాండ్**

తాండూరు రాజకీయాల్లో మరో అంశం కూడా ప్రస్తుతం చర్చనీయాంశంగా మారుతోంది. నియోజకవర్గానికి చెందిన స్థానిక నాయకులు, స్థానిక సమస్యలపై అవగాహన ఉన్నవారికే రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వాలనే అభిప్రాయం కొందరు యువతలో వ్యక్తమవుతోంది. "తాండూరు సమస్యలు తాండూరుకు చెందిన వారికే బాగా తెలుసు. స్థానికంగా ప్రజలతో మమేకమై ఉన్న నాయకత్వానికి అవకాశం రావాలి" అనే అభిప్రాయం యువతలో బలపడుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీకి పరిమితమైన అంశం కాకుండా, రాబోయే ఎన్నికల సమయంలో అన్ని పార్టీల అభ్యర్థుల ఎంపికపై ప్రభావం చూపే అంశంగా మారే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**యువత ఆలోచనల్లో మార్పు**

ఇప్పటి యువత గతంలో మాదిరిగా కేవలం పార్టీ, వ్యక్తి ఆధారంగా రాజకీయాలను చూడటం లేదని, అభివృద్ధి, ఉద్యోగాలు, విద్య, మౌలిక వసతులు, మహిళా భద్రత, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

అదే సమయంలో మహిళలకు రాజకీయాల్లో మరింత ప్రాధాన్యత ఇవ్వాలని యువతలో ఒక వర్గం కోరుకుంటోంది. దీంతో రాబోయే ఎన్నికల్లో మహిళా అభ్యర్థులకు ప్రధాన పార్టీల నుంచి అవకాశం వస్తుందా? అనే ఆసక్తి నెలకొంది.

**మహిళా లోకానికి రాజకీయ అవకాశం దక్కేనా**

తాండూరు నియోజకవర్గంలో మహిళలు రాజకీయంగా వెనుకబడిపోయారనే అభిప్రాయం కొందరిలో ఉంది. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు రావడంతో ఇప్పటికే అనేక మంది మహిళలు ప్రజా జీవితంలోకి వచ్చారు. అయితే అసెంబ్లీ స్థాయిలో మహిళా ప్రాతినిథ్యం మాత్రం ఆశించిన స్థాయిలో లేదనే చర్చ ఉంది.

తాండూరు నియోజకవర్గం మహిళలకు రిజర్వ్ అవుతుందా లేదా అన్నది నియోజకవర్గాల పునర్విభజన, రిజర్వేషన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు స్పష్టతకు రాదు అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

**రాబోయే రోజుల్లో ఆసక్తికర పరిణామాలు**

తాండూరు రాజకీయాల్లో ఇప్పటికే వివిధ వర్గాలు తమ రాజకీయ భవిష్యత్‌పై లెక్కలు వేసుకుంటున్నాయి. ఒకవైపు మహిళా రిజర్వేషన్ అంశం, మరోవైపు స్థానిక నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలనే డిమాండ్, ఇంకోవైపు యువతలో మారుతున్న రాజకీయ ఆలోచనలు---ఈ మూడు అంశాలు కలిస్తే రాబోయే కాలంలో తాండూరు రాజకీయ సమీకరణాల్లో మార్పులు రావచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మహిళలకు అవకాశం వస్తే ఏ పార్టీ నుంచి ఎవరు ముందుకు వస్తారు? స్థానిక మహిళా నాయకుల్లో ఎవరికి బలమైన ప్రజా మద్దతు ఉంది? ప్రధాన రాజకీయ పార్టీలు మహిళా అభ్యర్థికి అవకాశం ఇస్తాయా? స్థానికత అంశం ఎంతవరకు ప్రభావం చూపుతుంది? అనే ప్రశ్నలకు రానున్న రోజుల్లో సమాధానం లభించే అవకాశం ఉంది.

మొత్తంగా చూస్తే.. తాండూరు రాజకీయాల్లో మహిళా ప్రాతినిథ్యంపై చర్చకు తెరలేచింది. 33 శాతం మహిళా రిజర్వేషన్ల పై జాతీయ స్థాయిలో జరిగే పరిణామాలతో రాబోయే ఎన్నికల్లో తాండూరు రాజకీయాలకు కొత్త దిశను చూపుతాయా? అన్నది వేచి చూడాల్సిందే.

# మానవత్వానికి మారుపేరు విజయ్!

**ప్రమాదంలో కాలు కోల్పోయిన రాజేష్‌కు రూ.50 వేల ఆపన్నహస్తం**



**మోమిన్‌పేట్ ఆగస్టు 29( ప్రజా జ్యోతి)** ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని ఇజ్రా చిట్టెంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ వందన భర్త విజయ్. అదే గ్రామానికి చెందిన రాజేష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. రాజేష్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న విజయ్ చలించిపోయి, తనవంతు సాయంగా రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కష్టకాలంలో ఆర్థికంగా అండగా నిలవడమే కాకుండా, రాజేష్ కుటుంబానికి ధైర్యం చెప్పి "మీకు మేమున్నాం.. అధైర్యపడొద్దు" అంటూ భరోసా కల్పించారు. ప్రమాదం కారణంగా జీవితంలో ఎదురైన ఊహించని కష్టంతో బాధపడుతున్న రాజేష్‌కు విజయ్ అందించిన సహాయం ఎంతో ఊరటనిచ్చింది. ప్రజా ప్రతినిధులుగా సేవ చేయడమే కాకుండా, తమ గ్రామంలో ఆపదలో ఉన్న వారికి వ్యక్తిగతంగా అండగా నిలవడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. విజయ్ చూపిన ఔదార్యం, సేవా గుణం, మానవతా దృక్పథం పలువురికి ఆదర్శంగా నిలుస్తుందని వారు కొనియాడారు. డబ్బుతో చేసే సహాయం కంటే.. కష్టాల్లో ఉన్న మనిషికి ధైర్యం చెప్పి, అండగా నిలవడమే గొప్ప మానవత్వం అని విజయ్ మరోసారి నిరూపించారని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

# నేడు తాండూర్ కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాక

**బిజెపి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్న యు రమేష్ కుమార్**

**ప్రమాణస్వీకారోత్సవాన్ని విజయవంతం చేద్దాం**

**బిజెపి రాష్ట్ర నాయకుడు బాలేశ్వర్ గుప్తా**




**తాండూరు ఆగస్టు 29 ప్రజా జ్యోతి** :- నేడు తాండూరు పట్టణంలోని వీర శైవ ఫంక్షన్ హాల్ నందు జరిగే బిజెపి జిల్లా అధ్యక్ష పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్ గౌతమ్ రావు ముఖ్య అతిథులుగా హాజరు కానునట్లు బిజెపి రాష్ట్ర నాయకుడు యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా వెల్లడించారు. శనివారం రోజు తాండూర్ పట్టణంలోని బిజెపి జిల్లా అధ్యక్షుడు యు రమేష్ కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ అతిపిన్నవయసులోనే జిల్లా అధ్యక్ష పదవి చేపట్టనున్న రమేష్ కుమార్ కు మనమందరం సంయుక్తంగా మద్దతు తెలుపుతూ నేడు జరగబోయే జిల్లా అధ్యక్ష ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన బిజెపి అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో బిజెపి బలోపేతం కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా జిల్లా వ్యాప్తంగా రాజకీయ సమీకరణల మార్పు కోసం తాండూర్ నుండే పునాది పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, కార్యదర్శి భద్రేశ్వర్, విజయ్ కుమార్, రజినీకాంత్, కౌన్సిలర్ శ్రీకాంత్, పలువురు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిజెపి జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

**నేడు జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి హాజరు**

**శుభాకాంక్షలు చెప్పిన బిజెపి నాయకుడు పి రాములు**



**తాండూరు ఆగస్టు 29 ప్రజా జ్యోతి** :- తాండూరు అసెంబ్లీ నియోజకవర్గం పెద్దేముల్ మండలం గాజిపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి రమేష్ కుమార్ ను బిజెపి నాయకుడు రాములు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గానికి చెందిన వ్యక్తి రమేష్ జిల్లా అధ్యక్ష పదవి చేపట్టడం సంతోషకరమని చెప్పారు. బిజెపి జిల్లా అధ్యక్ష పదవి రావడం కోసం ఎంతో శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి కార్యకర్తగా పనిచేస్తూ బిజెపి పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ కార్యకర్తలకు ప్రజలకు సన్నిహితంగా ఉంటూ ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, కార్యదర్శి భద్రేశ్వర్,రజిని కాంత్, రాములు, తదితరులు ఉన్నారు.

# 13వ వార్డులో ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ

**మ్యాపింగ్ సమస్యలు ఉన్న ఓటర్లు బీఎల్ఓలకు గడువులోగా వివరాలు సమర్పించాలి -- కౌన్సిలర్ మీర్ సమీనా తాహెర్ అలీ**



**పరిగి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)**: పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో పీఎస్ నంబర్లు 214, 215లకు సంబంధించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) నోటీసులను వార్డు కౌన్సిలర్ మీర్ సమీనా తాహెర్ అలీ సమక్షంలో బీఎల్ఓలు నుస్రత్, నరసమ్మలు సంబంధిత ఓటర్లకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మీర్ తాహెర్ అలీ మాట్లాడుతూ, ప్రతి ఓటరు తమ ఓటరు వివరాలకు సంబంధించిన అవసరమైన పత్రాలను గడువులోగా సమర్పించి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా బీఎల్ఓల సహకారంతో అర్హులైన ప్రతి ఓటరుకు మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. మ్యాపింగ్‌కు సంబంధించిన సమస్యలు ఉన్న ఓటర్లు ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా సంబంధిత బీఎల్ఓలను సంప్రదించి తమ వివరాలను సరిచేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కైసర్ బేగ్, యూసుఫుద్దీన్, అంజాద్ కాలనీ వాసులు, స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరుణించవా...వరుణదేవా...

**వర్షాలు కురవాలంటూ రైతులు ప్రత్యేక పూజలు**



**దోమ ఆగస్టు 29 ( ప్రజాజ్యోతి ) :** ఎల్నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవక కరువు ఛాయలు అలుముకోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరుణ దేవుడు కరుణించి విస్తారంగా వర్షాలు కురిపించాలని, పాడి పంటలు సమృద్ధిగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుతూ దోమ మండలం లింగన్ పల్లి గ్రామస్తులు శనివారం నాడు గ్రామ సర్పంచ్ గోపాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాంప్రదాయబద్ధంగా వరద పాశం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో, గుట్టపై వెలిసిన శ్రీ విరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తమ పూర్వీకుల ఆచారమైన వరదపాశం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల గోపాల్ మాట్లాడుతూ...వర్షాలు కురవని సమయంలో తమ పూర్వీకులు వరదపాశం నిర్వహించడంతో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండేవని,అందుకే పూర్వీకుల ఆచారాన్ని కొనసాగిస్తూ... ఈ ఏడాది కూడా వరుణ దేవుడు కరుణించి విస్తారంగా వర్షాలు కురిపించాలని కోరుకున్నామని తెలిపారు. మా పూర్వీకుల కాలం నుంచి వర్షాలు సరిగా కురవనప్పుడు ఈ వరదపాశం ఆచారం నిర్వహిస్తారని,వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుకుంటూ మేము కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్,అర్చకులు రఘు పంతులు,ఇందిరమ్మ కమిటీ మెంబర్ కొండని రాములు, మైస వెంకటయ్య, కొండని మొగులయ్య, నాగని నర్సిములు, హన్మయ్య, ఏ. నాగయ్య, యం.అనంత రాములు,గ్రామ పెద్దలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడలో అట్టహాసంగా నేషనల్ లెవెల్ కో-కో పోటీలు

**హబ్సిగూడలోని సెయింట్ జోసఫ్ స్కూల్ లో నేషనల్ లెవెల్ కో–కో పోటీలు**

**ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేసిన శాట్స్ చైర్మన్ శివసేన రెడ్డి**

**క్రీడాకారులను అభినందించిన హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి**













**ఉప్పల్,ఆగస్ట్29,ప్రజాజ్యోతి:** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హబ్సిగూడలోని సెయింట్ జోసఫ్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సిబిఎస్ సి ఇ గేమ్స్ ఢ స్పోర్ట్స్ 2026--కో-కో (బాయ్స్) నేషనల్ లెవెల్ పోటీలు అట్టహాసంగా జరిగాయి. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ (శాట్స్) చైర్మన్ కె. శివసేన రెడ్డి హాజరై విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి హాజరై ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు క్రీడల్లో ప్రతిభ చూపి ఫస్ట్ ప్రైజ్, సెకండ్ ప్రైజ్, థర్డ్ ప్రైజ్ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ముందుకు సాగుతున్న ప్రతి విద్యార్థి అభినందనీయుడని తెలిపారు. జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటున్న ప్రతి క్రీడాకారుడికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ తో పాటు బీఎన్ రెడ్డి నగర్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ గణేష్ రెడ్డి, మెరుగు రమేష్ రెడ్డి, స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రంగనాథ్, స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ప్రేమ్,బాపి రెడ్డి హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గుండు రాజన్న, మాలు నాయక్, సుమన్ నాయక్, వినోద్ నాయక్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎలివేటెడ్ కాలిడా నిర్మాణానికి భూమిఇచ్చిన యజమానులకు రెండవ దశ చెక్కులు విడుదల

**అల్వాల్ మండల భూ యజమానులకు చెక్కులు అందజేసిన కలెక్టర్ మోహన్ చౌదరి**



**ఉప్పల్,ఆగస్ట్29,ప్రజాజ్యోతి:** సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమి ఇచ్చిన అల్వాల్ మండల భూ యజమానులకు రెండవ విడత లో చెక్కులు అందజేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి.

శనివారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు రాజీవ్ రహదారి నిర్మాణానికి 7,222 చదరపు గజాల స్థలాన్ని ఇచ్చిన 63 మంది అల్వాల్ మండల భూ యజమానులకు డిఆర్ఓ మాలతితో కలిసి జిల్లా కలెక్టర్ 96.5 కోట్ల రూపాయల పరిహార నిధుల చెక్కులు అందజేసారు.

# పదవీ విరమణ అభినందన సన్మాన మహోత్సవం

**ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





**ఉప్పల్,ఆగస్టు29,ప్రజాజ్యోతి:** కుషాయిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేవలందించిన జి,హెచ్,ఎం, బి.అరుణాదేవి,ఐ.రాధకుమారి ఎస్ఏ తెలుగు పదవీ విరమణ సందర్భంగా శనివారం నాగారంలోని శివ సాయి గార్డెన్స్‌లో ఘనంగా పదవీ విరమణ అభినందన సన్మాన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పదవీ విరమణ పొందినబి. అరుణా దేవి,ఐ.రాధ కుమారి లను ఘనంగా సన్మానించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తూ సమాజ నిర్మాణం లో ఉపాధ్యాయులు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తమ ఉద్యోగ జీవితంలో అంకితభావంతో సేవలందించిన ఇరువురు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఇరువురు సంపూర్ణ ఆరోగ్యం తో,సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవితాన్ని గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని పదవీ విరమణ పొందిన ఇరువురికి శుభాకాంక్షలు తెలిపారు.

# 29 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులు పర్యవేక్షణ

**అభివృద్ధి లో చిల్కానగర్ డివిజన్ నెంబర్ వన్**

**మాజీ కార్పొరేటర్ బన్నాల**

**బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**



**ఉప్పల్,ఆగస్టు29,ప్రజాజ్యోతి:** బీరప్ప గడ్డ డివిజన్లోని ఏ ఆర్ కె రెసిడెన్సి ఎదురుగా ఉన్న గల్లీలో శంకరయ్య కిరాణం (వరమ్మ ఇంటి) నుండి ముదిరాజ్,గౌడ్ స్మశాన వాటిక వైపు వంజరి నర్సింగ్ రావు ఇంటి వరకు సుమారు 29 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఎం ఎం సి అధికారులతో కలిసి పర్యవేక్షించిన రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ డివిజన్లో అభివృద్ధి పనులు నిరంతరంగా సాగుతున్నాయని డివిజన్ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ఎం ఎం సి కార్పొరేషన్ అధికారులకి ముఖ్యంగా జోనల్ కమిషనర్ రాధిక గుప్తాకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. బీరప్ప గడ్డ డివిజన్ ని ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులతో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో కంటే ఎక్కువ అభివృద్ధి చేసి నంబర్ 1 డివిజన్ గా తీర్చిదిద్దే విధంగా పని చేసుకుంటూ ముందుకు సాగుతున్న మహిళ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అని తెలుపుతూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో నిధులు సేకరించి డివిజన్ ని నెంబర్ 1 స్థాయికి తీసుకువచ్చామని అన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి బీరప్ప గడ్డ డివిజన్ ప్రజల తరపున కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంజరి నర్సింగ్ రావు, శ్రీనివాస్ యాదవ్, వంజరి బాలాజీ, తిరుపతి యాదవ్ వెంకట్ రెడ్డి, బంటి గౌడ్,ప్రవీణ్ రెడ్డి,వరమ్మ, శంకరయ్య, బస్తీ వాసులు మొదలగువారు పాల్గొన్నారు

# డయాబెటిస్ బాధితుల్లో కాళ్ల సంరక్షణే లక్ష్యం

**మొయినాబాద్‌లో ఘనంగా 'ఐపాకాన్--2026' ప్రారంభం**

**అవయవాల తొలగింపును నివారించేందుకు ముందస్తు పరీక్షలు తప్పనిసరి**







**మొయినాబాద్, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** దయాబెటిక్ ఫుట్ సమస్యల నివారణ, అవయవాల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా ఇండియన్ పోడియాట్రీ అసోసియేషన్ (ఐపీఏ), తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో మొయినాబాద్‌లోని ఫైర్‌ఫాక్స్ రిసార్ట్స్‌లో రెండు రోజుల జాతీయ సదస్సు 'ఐపాకాన్--2026' శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఏపీ ప్రభుత్వ విశ్రాంత ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పీవీ రమేష్ సదస్సును ప్రారంభించారు.

ఈ సందర్భంగా పీవీ రమేష్ మాట్లాడుతూ దయాబెటిస్ కారణంగా పాదాల సమస్యలు తీవ్రరూపం దాల్చి అవయవాల తొలగింపుకు దారితీయకుండా ముందస్తు పరీక్షలు, సరైన చికిత్స అందించాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో పాదాల చికిత్సను స్వతంత్ర వైద్య విభాగంగా గుర్తించి, వైద్య కళాశాలల్లో ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేసి, వివిధ వైద్య విభాగాల సమన్వయంతో చికిత్స అందించాలని సూచించారు. దయాబెటిస్ కారణంగా జరిగే అవయవాల తొలగింపులను జీరో స్థాయికి తీసుకురావడానికి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఇండియన్ పోడియాట్రీ అసోసియేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఏపీఎస్ సూరి మాట్లాడుతూ కాళ్లను కాపాడటం, అవయవాల తొలగింపును నివారించడం, దయాబెటిక్ ఫుట్ రోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే 'ఐపాకాన్--2026' ప్రధాన ఉద్దేశమన్నారు. వివిధ వైద్య విభాగాల నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి విజ్ఞానం, పరిశోధన, ఆవిష్కరణలు, క్లినికల్ ప్రాక్టీస్ మధ్య అనుసంధానం ఏర్పరచడం సదస్సు లక్ష్యమన్నారు.

దయాబెటిక్ పాదాల పునర్నిర్మాణం, రక్తప్రసరణ పునరుద్ధరణ, అవయవ సంరక్షణ, గాయాల నివారణ, బయోలాజికల్ థెరపీలు, హెచ్‌బీఓటీ, ఇన్ఫెక్షన్లు, ఆస్టియోమైలిటిస్, యాంటీబయాటిక్ స్టీవార్డ్‌షిప్, ఆఫ్–లోడింగ్, నడక తీరు, స్టెమ్ సెల్స్, పీఆర్‌పీ, డెర్మల్ ప్రత్యామ్నాయాలు, అధునాతన గాయాల సంరక్షణ, డ్రెస్సింగ్‌లు, పునరావాసం వంటి అంశాలపై సదస్సులో విస్తృతంగా చర్చించనున్నారు. ఐపీఏ తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు డాక్టర్ కేవీఎన్ఎన్ సంతోష్ మూర్తి మాట్లాడుతూ నివారణ నుంచి పునరావాసం వరకు డయాబెటిక్ ఫుట్ కేర్‌కు సంబంధించిన అన్ని అంశాలను చర్చించేందుకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందన్నారు. ఆధారాలతో కూడిన వైద్య విధానాలు, పరిశోధన, ఆధునిక చికిత్సా పద్ధతులు, ఇన్ఫెక్షన్ నియంత్రణ, రోగి–కేంద్రీకృత సంరక్షణపై నిపుణులు చర్చించనున్నారని తెలిపారు. అమెరికన్ పోడియాట్రిక్ మెడికల్ అసోసియేషన్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యుడు డాక్టర్ డేవిడ్ బీ ఆల్వర్ మాట్లాడుతూ కేవలం మూడు నిమిషాల సాధారణ పాదాల పరీక్షతోనే ప్రారంభ దశలో ప్రమాద సంకేతాలను గుర్తించవచ్చన్నారు. దయాబెటాలజిస్టులు, సర్జన్లు, పోడియాట్రిస్టులు, వాస్కులర్ సర్జన్లు, న్యూట్రిషనిస్టులు, ఫిజియోథెరపిస్టులు, ప్రాథమిక ఆరోగ్య నిపుణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణను 'అవయవాల తొలగింపు లేని రాష్ట్రం'గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఐపీఏ తెలంగాణ చాప్టర్ కార్యదర్శి డాక్టర్ రెజినాల్డ్ డీ లామ్ మాట్లాడుతూ సైంటిఫిక్ సెషన్లు, హ్యాండ్స్–ఆన్ వర్క్‌షాప్‌లు, నిపుణుల చర్చల ద్వారా వైద్యులకు ఆధునిక చికిత్సా విధానాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు దేశ, విదేశాల నుంచి 400 మందికి పైగా వైద్య నిపుణులు హాజరయ్యారు. తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ డాక్టర్ గుడుగాని శ్రీధర్, మెడికవర్ హాస్పిటల్స్ వాస్కులర్ అండ్ ఎండోవాస్కులర్ సర్జన్ డాక్టర్ జ్ఞానేశ్వర్ అత్తూరు తదితరులు పాల్గొన్నారు. 'నివారణ, సంరక్షణ, పునరుత్పత్తి ద్వారా డయాబెటిక్ పాదాల సంరక్షణకు సరికొత్త నిర్వచనం' అనే ఇతివృత్తంతో జరుగుతున్న ఐపాకాన్--2026లో 30కి పైగా సైంటిఫిక్ సెషన్లు, 50 మందికి పైగా నిపుణుల ప్రసంగాలు ఉండనున్నాయి. అవయవాల సంరక్షణ, ఆధునిక చికిత్సా విధానాలు, సరికొత్త సాంకేతికతలపై వైద్యులకు ఈ సదస్సు ఉపయోగకరంగా,

# 241 డివిజన్ అధ్యక్షుడిగా జాజీరావు శ్రీనివాస్

**నూతన డివిజన్ అధ్యక్షుడికి ఘన సన్మానం**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** మక్త మహబూబ్‌పేట్ 241వ డివిజన్‌కు నూతన అధ్యక్షుడిగా జాజి రావు శ్రీనివాస్ నియమితులైన సందర్భంగా మసీద్‌బండ బీజేపీ కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి మారబోయిన రవికుమార్ యాదవ్ నూతన డివిజన్ అధ్యక్షుడు జాజి రావు శ్రీనివాస్ ని శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, 241వ డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ,కార్యకర్తలను సమన్వయం చేసుకుని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని నూతన అధ్యక్షుడిని కోరారు. పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి, డివిజన్‌లో బీజేపీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ గుండె గణేష్ ముదిరాజ్,రాజేష్ గౌడ్, శివారెడ్డి, కుమారస్వామి,కొంచె బాబు,రామకృష్ణ,రాము నవీన్,శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# "దివ్యాంగుల హక్కుల సాధన సమర శంఖారావం"

**హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,ఆగస్టు29,ప్రజాజ్యోతి**: కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా, దివ్యాంగుల హక్కుల సాధన కోసం ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "సమర శంఖారావం" సభలో మాజీ మంత్రి హరీష్ రావు తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఎల్బీనగర్‌లోని జి ఎస్ ఆర్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా దివ్యాంగుల సమస్యలు, వారి హక్కులు, సంక్షేమం, ఉపాధి ప్రభుత్వ పరంగా అందాల్సిన సౌకర్యాల పై కార్యక్రమంలో చర్చించారు. దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. దివ్యాంగులకు అండగా నిలిచి, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.

# ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు మరో కీలక ముందడుగు.



**ఉప్పల్,ఆగస్టు29,ప్రజాజ్యోతి:** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నీలిమ హాస్పిటల్‌లో అందిస్తున్న ఉచిత వైద్య సేవలపై చర్చించారు. ముఖ్యంగా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు కూడా ఉచిత ప్రసవ (డెలివరీ) సేవలు అందేలా, ఉప్పల్ ఎమ్మెల్యే లెటర్ ద్వారా సదుపాయం కల్పించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, ఉప్పల్ ప్రజలకు కూడా నీలిమ హాస్పిటల్‌లో ఉచిత డెలివరీ సేవలు అందించే విధంగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేలా ఈ సదుపాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.

# పెండింగ్ లో ఉన్న 15 వేల కోట్ల పీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి

డిల్లీ సంచులు మోసే సిఎం రేవంత్ రెడ్డికి విద్యార్థులకు పిజులు చెల్లించే చిత్తశుద్ధి లేదు

చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్

ఫీజు బకాయీ -- బీజేపీ లడాయి పేరుతో శంషాబాద్ లో జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ నిరసన దీక్ష

సాయంత్రం జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమణ చేయించిన మాజీ ఎమ్మెల్యే కేవస్ రత్నం





**రాజేంద్రనగర్, ఆగష్టు 29 (ప్రజా జ్యోతి)** పెండింగ్ లో ఉన్న 15 వేల కోట్ల పీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ డిమాండ్ చేశారు.
తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది పేద విద్యార్థులుకు విడుదల చేయాల్సిన 15 వేలకోట్ల బీచ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు చేపట్టిన నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు పాల్గొన్న చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు జిల్లా పార్టీ ఇంచార్జి రఘునాథ్ జీ, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్, మాజీ అధ్యక్షుడు సేవెళ్ళ మహేందర్ పాల్గొని సంఘీభావం తెలిపి మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 15 వేల కోట్ల పీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని అన్నారు. ఎన్నికలలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుదన్నారు అమలకు సాధ్యమని హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను రైతులను విద్యార్థులను అధోగతి పాల్జేసింది అన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మంది విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వనికి గట్టి బుద్ధి చెప్పాలని అన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే రాబోయే రోజుల్లో అసెంబ్లీ ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డిల్లీకి సంచులు మోసే రేవంత్ రెడ్డి విద్యార్థులకు పిజులు చెల్లించే పరిస్థితి లేదన్నారు.
రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు సూచన మేరకు తెలంగాణ రాష్ట్రంలో 800 కాలేజీలలో పీజు బకాయిలు విడుదల చేయాలని 8 లక్షల సంతకాల సేకరణ చేపట్టింది అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలు అని చెప్పిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి విద్యార్థులకు తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని అన్నారు.
రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫ్యూచర్ సిటీకి, మూసి ప్రక్షాళనకు కోట్ల రూపాయలు విడుదల చేస్తు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం విద్యార్థుల పీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం విడ్డూరం అన్నారు. రాష్ట్రంలో గతములో పది సంవత్సరాలు కెసిఆర్ ప్రభుత్వం, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను రైతులను విద్యార్థులను మోసం చేస్తుందని అన్నారు. సాయంత్రం ఐదు గంటల సమయంలో దీక్ష చేపట్టిన జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కు చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం నిమ్మరసం ఇచ్చే దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోనీ వివిధ జిల్లాల ఇంచార్జిలు బొక్క నర్సింహ రెడ్డి , అంజన్ కుమార్ గౌడ్, శ్రీవర్ధన్ రెడ్డి, బొక్క బాల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, ప్రభాకర్ రెడ్డి,బుక్క వేణు గోపాల్, శ్రీధర్, బీజేపీ రాష్ట్ర నాయకులు అందేలా శ్రీరాములు యాదవ్, అందే బాబయ్యా, పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంటు కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు దేవేందర్ రెడ్డి, నారాయణ యాదవ్, జ్ఞానేశ్వర్, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అభినయ్ గౌడ్, మహిళమోర్చ అధ్యక్షురాలు మమత రెడ్డి, బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ సాధ మల్లారెడ్డి,కుమార్ యాదవ్, రాష్ట్ర జిల్లా మండల డివిజన్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

ఇందిరమ్మ ఇండ్లపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం

పాల్గొన్న జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్లు, హౌసింగ్ బోర్డ్ అధికారులు



**రాజేంద్రనగర్, ఆగష్టు 29 (ప్రజా జ్యోతి)** అర్హులైన పేదలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులను ఆదేశించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం రాజేంద్రనగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంపై హౌసింగ్ బోర్డ్, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, మౌలిక సదుపాయాల కల్పన మరియు పంపిణీకి సంబంధించిన పలు కీలక అంశాలపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. అర్హులైన పేదలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా ఇండ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎవరికైనా అర్హులకు ఇందిరమ్మ ఇల్లు రాకుంటే మరో విడతలో వారికి న్యాయం చేసే విధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ రివ్యూ సమావేశంలో రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య, నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి, శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు హౌసింగ్ పీడీ చెంబె నాయక్, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు సామాజిక బాధ్యతపై అవగాహన అవసరం:

సైబరాబాద్ సీపీ డా.ఎం.రమేష్

**శేరిలింగంపల్లి,ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** రోహిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ ఎం డి సి హైదరాబాద్ మారతాన్ -- 2026లో భాగంగా 5 కె రన్ విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో ముగిసింది. హెచ్ఐసిసి నుంచి హైటెక్ వరకు నిర్వహించిన ఈ పరుగు కార్యక్రమంలో సుమారు 6,100 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ పరుగు కార్యక్రమాన్ని రన్ ఫర్ ఏ కేస్ అనే సందేశంతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నప్పటికీ, నిర్వాహకులు మరియు పోలీసు సిబ్బంది సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్, సీఎంసీ కమిషనర్ శ్రీమతి సృజన, విద్యార్థులు, రన్నర్లు,సామాన్య ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.ఎం.రమేష్, ఐపీఎస్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. క్రమం తప్పకుండా పరుగు, నడక వంటి శారీరక వ్యాయామాలు చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అదే విధంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేయడం ద్వారా సమాజంలో సేవాభావాన్ని మరింత పెంపొందించవచ్చని పేర్కొన్నారు.పిల్లలు సెల్ఫోన్లకు ఎక్కువ సమయం కేటాయించకుండా పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకునేలా “సెల్ఫోన్ వద్దు -- పుస్తకమే ముద్దు” అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. కథల పుస్తకాలు, ఇతర పుస్తకాలు, రాత సామగ్రిని అవసరమైన వారికి అందించడం ద్వారా పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు వారి జ్ఞానాన్ని విస్తరించేందుకు దోహదపడుతుందని అన్నారు.
రోహిణి ఫౌండేషన్ చేపట్టిన పవర్ ఆఫ్ 100 కార్యక్రమం ద్వారా సమాజంలోని ప్రతి ఒక్కరి చిన్న సహకారం కూడా ఒక పెద్ద సానుకూల మార్పుకు దోహదపడుతుందనే సందేశాన్ని అందించారు. 100 పీపుల్ -- ?100 ఈచ్ -- వన్ పవర్ ఫుల్ చేంజ్ అనే భావనతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా సామాజిక బాధ్యత, సమిష్టి భాగస్వామ్యం మరియు సేవాభావాన్ని ప్రజల్లో పెంపొందించేందుకు కృషి చేశారు.సుమారు 6,100 మంది పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన రోహిణి ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ ఎం డి సి హైదరాబాద్ మార్తాన్ నిర్వాహకులు, రన్నర్లు, విద్యార్థులు, ప్రజలు మరియు సైబరాబాద్ పోలీస్ సిబ్బందికి సైబరాబాద్ పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

# మదర్ సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నివారణ

ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** ప్లాస్టిక్ నివారణ కోసం చందానగర్ అల్లం చాయ్ రాజు టీ బండి వద్ద.ఇతర చాయ్ బండిలా వద్ద స్టీల్ జెగ్గులు2. మంచి నీటి గ్లాసులు 2.. టీ తాగడానికి 24 నాలుగు స్టీల్ గ్లాసులు చొప్పున మదర్ సేవ సమితి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా వారికీ ఇచ్చి ఇంక నుండి మీ చాయ్ బండ్ల వద్ద ప్లాస్టిక్ వాడకూడదని ప్లాస్టిక్ వాడకం వల్ల మనసులకి క్యాన్సర్ రోగాలకు గురైవుచున్నారు ఆవులు. బర్రెలు తదితరవి మూగ జీవాలు ప్లాస్టిక్ తినడం వలన చనిపోవుచున్నవి దయచేసి ఇప్పటికైనా హోటల్స్. ఫంక్షన్ హాల్స్ ఇతర శుభాకార్యాలలలో ప్లాస్టిక్ వాడకూడదని మా విన్ మదర్ సేవ కృషి చేయుచున్నదని దని ఇంతకు ముందు ప్లాస్టిక్ నివారణ కోసం గన్ని ( బట్టతో ) కుట్టిన బ్యాగులను పలు కూరగాయల సంతాలలో కాలనీలలో బ్యాగులను ఉచితంగా పంపిణి చేసాము మా ట్రస్ట్ ద్వారా ప్లాస్టిక్ నివారణ కోసం కృషి చేయుదామని మా విన్నపం మీ బద్దం కొండల్ రెడ్డి చైర్మన్ మదర్ సేవ సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నివారణ ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# గంగారంలో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన మహోత్సవం

హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో ముందుకు సాగుతున్న హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం గంగారంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చందానగర్,గంగారం ప్రధాన రోడ్డులోని హోప్ ఫౌండేషన్ కార్యాలయం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 3600 మందికి పైగా నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, భవన నిర్మాణ కార్మికులు మరియు ఆటో డ్రైవర్లకు అన్నదానం చేశారు. అన్నం,పప్పు, కూర,పులిహోర, పెరుగు, మంచినీటితో కడుపునిండా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ...గత సంవత్సరాలుగా మేము ఆకలితో ఎవరూ ఉండకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. గంగారం పరిసర ప్రాంతాల్లో అన్నదానం చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాలు హాజరై ఫౌండేషన్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన బ్రహ్మాకుమారిస్ బృందం

10 కోట్ల “నషా ముక్తి ప్రతిజ్ఞ మహాభియాన్” పై చర్చ




**ఉప్పల్,ఆగస్ట్29,ప్రజాజ్యోతి:** సైనిక్‌పురిలోని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన బ్రహ్మ కుమారీల బృందము ఈ సందర్భంగా”10 కోట్ల నశా ముక్తి ప్రతిజ్ఞ మహాభియాన్” కార్యక్రమానికి సంబంధించిన విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, మాదకద్రవ్యాల నిర్మూలన,యువతను వ్యసనాలకు దూరంగా ఉంచడం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం చేపడుతున్న అవగాహన కార్యక్రమాల గురించి చర్చించారు.మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# సీఎంసీ అనధికార నిర్మాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్




**శేరిలింగంపల్లి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణాలపై ఆగస్టు 29, 2026న క్షేత్రస్థాయి ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగించింది. శనివారం సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు 26 అనధికార నిర్మాణాలను గుర్తించాయి. చేపట్టిన చర్యల్లో 19 అనధికార నిర్మాణాలను కూల్చివేయగా, 12 నోటీసులు జారీ చేశారు.గుర్తించిన మిగిలిన 7 నిర్మాణాలపై తదుపరి ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు నిర్దేశిత విధానం ప్రకారం చేపట్టబడతాయి. జోన్‌ల వారీగా కూల్చివేతలు శేరిలింగంపల్లి జోన్ -- 9,కూకట్‌పల్లి జోన్ -- 4,కుత్బుల్లాపూర్ జోన్ -- 6,భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించేందుకు సీఎంసీ బృందాలు క్షేత్రస్థాయిలో అనధికార నిర్మాణాలను గుర్తిస్తూ, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగిస్తున్నాయి. గుర్తించిన అన్ని అనధికార నిర్మాణాలపై నిర్దేశిత విధానం మరియు వర్తించే నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపడతారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు సామాజిక బాధ్యతపై అవగాహన అవసరం:

## సైబరాబాద్ సీపీ డా.ఎం.రమేష్

**శేరిలింగంపల్లి,ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):**రోహిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ ఎం డి సి హైదరాబాద్ మారతాన్ -- 2026లో భాగంగా 5 కె రన్ విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో ముగిసింది. హెచ్ఐసిసి నుంచి హైటెక్ వరకు నిర్వహించిన ఈ పరుగు కార్యక్రమంలో సుమారు 6,100 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ పరుగు కార్యక్రమాన్ని రన్ ఫర్ ఏ కేస్ అనే సందేశంతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నప్పటికీ, నిర్వాహకులు మరియు పోలీసు సిబ్బంది సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్, సీఎంసీ కమిషనర్ శ్రీమతి సృజన, విద్యార్థులు, రన్నర్లు,సామాన్య ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.ఎం.రమేష్, ఐపీఎస్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. క్రమం తప్పకుండా పరుగు, నడక వంటి శారీరక వ్యాయామాలు చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అదే విధంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేయడం ద్వారా సమాజంలో సేవాభావాన్ని మరింత పెంపొందించవచ్చని పేర్కొన్నారు.పిల్లలు సెల్‌ఫోన్‌లకు ఎక్కువ సమయం కేటాయించకుండా పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకునేలా “సెల్‌ఫోన్ వద్దు -- పుస్తకమే ముద్దు” అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. కథల పుస్తకాలు, ఇతర పుస్తకాలు, రాత సామగ్రిని అవసరమైన వారికి అందించడం ద్వారా పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు వారి జ్ఞానాన్ని విస్తరించేందుకు దోహదపడుతుందని అన్నారు. రోహిణి ఫౌండేషన్ చేపట్టిన పవర్ ఆఫ్ 100 కార్యక్రమం ద్వారా సమాజంలోని ప్రతి ఒక్కరి చిన్న సహకారం కూడా ఒక పెద్ద సానుకూల మార్పుకు దోహదపడుతుందనే సందేశాన్ని అందించారు. 100 పీపుల్ -- ?100 ఈచ్ -- వన్ పవర్ ఫుల్ చేంజ్ అనే భావనతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా సామాజిక బాధ్యత, సమిష్టి భాగస్వామ్యం మరియు సేవాభావాన్ని ప్రజల్లో పెంపొందించేందుకు కృషి చేశారు.సుమారు 6,100 మంది పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన రోహిణి ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ ఎం డి సి హైదరాబాద్ మార్థాన్ నిర్వాహకులు, రన్నర్లు, విద్యార్థులు, ప్రజలు మరియు సైబరాబాద్ పోలీస్ సిబ్బందికి సైబరాబాద్ పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.






# చిన్ననాటి నుంచే శాస్త్ర, సాంకేతిక రంగాలపై ఆసక్తి పెంచుకోవాలి


## విక్రమ్-1 నావిగేషన్ సైంటిస్ట్ నిఖిల్ మద్దూరి

**షాద్‌నగర్, ఆగస్టు 29(ప్రజాజ్యోతి):** విద్యార్థులు చిన్ననాటి నుంచే శాస్త్ర, సాంకేతిక రంగాలపై ఆసక్తి పెంచుకుని, భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా ఎదగాలని విక్రమ్-1 నావిగేషన్ సైంటిస్ట్ నిఖిల్ మద్దూరి సూచించారు. బీసీ సేన షాద్‌నగర్ ఇంచార్జ్ ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాలి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ సందర్భంగా నిఖిల్ మద్దూరి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని గుర్తించి, స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని అన్నారు. లక్ష్య సాధనకు పక్కా ప్రణాళికతో నిరంతరం కృషి చేయాలని సూచించారు. చదువుతో పాటు కొత్త విషయాలను తెలుసుకోవాలనే ఆసక్తిని పెంపొందించుకోవాలని, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న నూతన అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు.
ఏరోస్పేస్ రంగంలో తన ప్రస్థానం, రాకెట్ నావిగేషన్, అంతరిక్ష రంగంలో ఉన్న అవకాశాలను విద్యార్థులకు వివరించారు. పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర అభ్యాసంతో తమ కలలను సాకారం చేసుకోవచ్చని పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు దేశానికి ఉపయోగపడే శాస్త్రవేత్తలుగా ఎదగాలనే లక్ష్యంతో సదస్సు నిర్వహించినట్లు ప్యాట జయ శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమంలో హెరిటేజ్ వాలి ప్రిన్సిపల్ ప్రదీప్, పి. మిస్త్రీ, ఉపాధ్యాయులు, సిబ్బంది, సైంటిస్ట్ మద్దూరి నిఖిల్, హాజిపల్లి మాజీ సర్పంచ్ సింగారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జీఎస్టీ 2.0 సంస్కరణలపై హైదరాబాద్‌లో అంతర్జాతీయ సదస్సు

**హైదరాబాద్** సింబయాసిస్ ఇంటర్నేషనల్ డీమ్డ్ యూనివర్సిటీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ ఎస్. బి. మజుందార్, ఛాన్సలర్ డా. విద్యా యెరవడేకర్, వైస్-ఛాన్సలర్ డా. రామకృష్ణ రామన్, మరియు సింబయాసిస్ లా స్కూల్, హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ (డా.) సునీల్ జార్జ్ నిరంతర ప్రోత్సాహంతో, భారతీయ సామాజిక శాస్త్ర పరిశోధనా మండలి ఆర్థిక సహకారంతో “జీఎస్టీ ఆధారిత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం, తయారీ, సేవలు, ఈ-కామర్స్, బీమా, ఆరోగ్య సంరక్షణ, రియల్ ఎస్టేట్ మరియు గ్రామీణ పరిశ్రమల వృద్ధి సామర్థ్యాన్ని లక్ష్యంగా చేసుకుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏకీకరణ మరియు గ్లోబల్ పోటీతత్వం” అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించబడింది. జీఎస్టీ 2.0 సంస్కరణల నేపథ్యంలో వికసిత్ భారత్ఏ2047 లక్ష్యాలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ సదస్సును నిర్వహించారు.
ఈ అంతర్జాతీయ సదస్సుకు భారతదేశంతో పాటు విదేశాల నుంచి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కృష్ణ కౌండిన్య, జాయింట్ కమిషనర్, డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్, హైదరాబాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రొఫెసర్ రాజేష్ కుమార్ దూబే, డైరెక్టర్, యూజీసి - ఏంఏంటిటిసి, గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ప్రొఫెసర్ రాజినీకాంత్ అలువాలు, డైరెక్టర్, సింబయాసిస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ కూడా సదస్సులో పాల్గొన్నారు.
.



# సి ఐ ఎస్ సి ఈ గేమ్స్ స్పోర్ట్స్2026 నేషనల్ లెవెల్

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి
## ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్
## హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కంది శ్రవణ్ రెడ్డి

**ఉప్పల్,ఆగస్టు29,ప్రజాజ్యోతి:**హైదరాబాద్ హబ్సిగూడలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సి ఐ ఎస్ సి ఈ ఒ స్పోర్ట్స్ 2026- కోకో నేషనల్ లెవెల్ బాయ్స్ పోటీల్లో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు పాల్గొంటున్నారు.ఈ ప్రతిష్ఠాత్మక క్రీడా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె శివసేన రెడ్డి హాజరై విజేతలకు మెడల్స్ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజక వర్గశీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహిస్తూ, క్రీడల్లో ప్రతిభ చూపిన విజేతలకు ఫస్ట్ ప్రైజ్, సెకండ్ ప్రైజ్, థర్డ్ ప్రైజ్ సాధించిన వారికి అభినందనలు తెలియజేశారు .క్రీడల్లో గెలుపోటములు సహజం. క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ముందుకు సాగుతున్న ప్రతి విద్యార్థి అభినందనీయుడు. జాతీయ స్థాయిలో పాల్గొంటున్న ప్రతి క్రీడాకారుడికి హృదయపూర్వక శుభాకాంక్షలు.



# నిజాంపేట్‌లో ‘స్కిన్ అటెలిర్ హాస్పిటల్’ ప్రారంభోత్సవం



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 29(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ పరిధిలో డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కుమార్తె నూతనంగా ఏర్పాటు చేసిన ‘స్కిన్ అటెలిర్ హాస్పిటల్’ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి , కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ , ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి , టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి స్కిన్ అటెలిర్ హాస్పిటల్‌ను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిని పరిశీలించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన చర్మ వైద్య సేవలను ఆధునిక వైద్య సదుపాయాలతో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ఆసుపత్రి విజయవంతంగా కొనసాగి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమానికి ఆహ్వానం అందించిన వైఎస్సార్సీపీ నేతలు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 29(ప్రజా జ్యోతి )** హైదరాబాద్ తన నివాసంలో. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. గుంతకల్లు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే. సమన్వయకర్త. వై వెంకట్రాం రెడ్డి . దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి 2-09-2026. రోజున గాజులరామారం మహాదేవపురం. వైయస్సార్ సర్కిల్ నందు. వర్ధంతి కార్యక్రమము జరుపుతున్నందున ఆహ్వానించిన. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం. వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్. సాతాల. గోపాల్ మరియు. ఏపీ ఎస్టీ సెల్ కార్యదర్శి. మురళి నాయక్

# సీఐ సురేష్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 29(ప్రజాజ్యోతి )** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సీఐ సురేష్ జన్మదిన సందర్భంగా, వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ సొంటి రెడ్డి పున్నారెడ్డి ఈ సందర్భంగా సీఐ సురేష్ ఆయురారోగ్యాలతో, ఆనంద సంతోషాలతో, మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ నుండి కాంగ్రెస్ నాయకులు లెనిన్ నగర్ శ్యామ్, చంద్రగిరి నగర్ మురళింగ ,ఉమాదేవి నగర్ మహేష్ కుమార్ గౌడ్ ,రుడా మేస్త్రి నగర్ హర్భజన్ సింగ్ ,పీఎం రెడ్డి నగర్ తరుణ్ , ఇండస్ట్రియల్ ఈస్ట్ రఘు రెడ్డి పాల్గొన్నారు.

# విమర్శలు కాదు.. అభివృద్ధిపై చర్చకు రండి

**బండి రమేష్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతల మండిపాటు**

**బోయిన్‌పల్లి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై బండి రమేష్ చేసిన వ్యాఖ్యలను ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.వ్యక్తిగత విమర్శలకు బదులు నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ చేశారు.డివిజన్ బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి మేకల హరినాథ్ ముదిరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి మాట్లాడుతూ.. గత పదేళ్లలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్, అండర్‌పాస్‌లు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారావు కృషి చేశారని తెలిపారు.అభివృద్ధి పనులపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దని బండి రమేష్‌కు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లకు పైగా అధికారంలో ఉన్నప్పటికీ కూకట్‌పల్లి నియోజకవర్గానికి కొత్తగా చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో సునంద, కుమ్మరి రాజు, రాజుగౌడ్, చందు యాదవ్, ఇమ్రాన్, చంద్రకళ, నదీమ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# జోనల్ కార్యాలయంలో గణేష్ ఉత్సవాల ముందస్తు సమన్వయ సమావేశం

**జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను, నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో, విజయవంతంగా నిర్వహించేందుకు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఉన్నత స్థాయి ముందస్తు సమన్వయ సమావేశం జరిగింది. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, నీటిపారుదల శాఖ,విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బి, జలమండలి,తదితర అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ... నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే గణేష్ ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, అన్ని శాఖలు ఒకరికొకరు పూర్తి స్థాయిలో సహకరించుకుంటూ ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు, శాఖల వారీగా బాధ్యతలు..శాంతిభద్రతలు ఆ ట్రాఫిక్ నియంత్రణ: ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ గట్టి భద్రతా చర్యలు చేపట్టనుంది.నిమజ్జన ఊరేగింపుల రూట్లలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు.చెరువుల పరిరక్షణ ఆ నిమజ్జన ఏర్పాట్లు.. హైడ్రా, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా నిమజ్జన చెరువుల వద్ద తగిన చర్యలు చేపట్టాలి. చెరువుల పర్యావరణం దెబ్బతినకుండా చూస్తూనే,భక్తులకు నిమజ్జనానికి ఇబ్బంది లేకుండా క్రేన్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.రహదారుల మరమ్మతులు: ఆర్ అండ్ బి,జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగాలు గణేష్ విగ్రహాల ఊరేగింపు సాగే ప్రధాన రహదారులలోని గుంతలను వెంటనే పూడ్చివేయాలని, అవసరమైన చోట రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.నిరంతర విద్యుత్ సరఫరా.. నవరాత్రి ఉత్సవాల పొడవునా మరియు నిమజ్జనం రోజున ఎక్కడా విద్యుత్ అంతరాయం కలగకుండా చూసేందుకు విద్యుత్ శాఖ ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్లను,అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచనుంది. కరెంట్ వైర్లను సరిచేయాలని స్పష్టం చేశారు.తాగునీరు ఆ పారిశుద్ధ్యం: జలమండలి ఆధ్వర్యంలో ఉత్సవాల పరిసర ప్రాంతాలలో,నిమజ్జన ఘాట్ల వద్ద నిరంతర తాగునీటి సరఫరా చేయనున్నారు. అలాగే సిఎంసి పారిశుద్ధ్య విభాగం నిరంతరం చెత్తను తొలగిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచనుంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం పర్యావరణహిత మట్టి వినాయకులను పూజించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఉత్సవ కమిటీలకు అధికారులు పిలుపునిచ్చారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈ ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్క అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని సర్కిల ఉప కమిషనర్లు మరియు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.






# కౌకూర్ మోడల్ మార్కెట్ కోసం మూడో రోజు ధర్నా

**ప్రజా ప్రయోజనాలకే భవనం..**
**ఎక్సైజ్ శాఖకు కేటాయింపు వద్దు**

**అల్వాల్, ఆగస్టు 29 ( ప్రజాజ్యోతి):** కౌకూర్‌లో నిర్మించిన మోడల్ మార్కెట్ భవనాన్ని ఎక్సైజ్ శాఖకు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ స్థానికులు చేపట్టిన ఆందోళన మూడో రోజూ కొనసాగింది. ప్రజల అవసరాల కోసం నిర్మించిన భవనాన్ని ప్రజా సేవలకు వినియోగించాలని డిమాండ్ చేస్తూ నిరసనకారులు ధర్నా నిర్వహించారు. కౌకూర్ ప్రజలకు ఎంతో అవసరమైన ఎం ఎం సి వార్డు కార్యాలయం, జిమ్/వ్యాయామశాల, శానిటేషన్ స్టోర్ రూమ్, స్ట్రీట్‌లైట్స్ మెటీరియల్ స్టోర్ తదితర ప్రజా సేవా కేంద్రాలను మోడల్ మార్కెట్ భవనంలో ఏర్పాటు చేయాలని వారు కోరారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన భవనాన్ని ఎక్సైజ్ శాఖకు కేటాయించడం సరైన నిర్ణయం కాదని పేర్కొన్నారు. మోడల్ మార్కెట్ భవనం కౌకూర్ ప్రజల అవసరాలను తీర్చేలా వినియోగించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, ఎక్సైజ్ శాఖకు కేటాయింపుపై పునఃపరిశీలన చేసి ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. "కౌకూర్ మోడల్ మార్కెట్ ప్రజల కోసం.. ఎక్సైజ్ శాఖ కోసం కాదు" అంటూ నినాదాలు చేస్తూ తమ ఆందోళనను కొనసాగించారు. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తుడిమెళ్ల మల్లికార్జున్, శివరాజ్, చందు, నక్క శివ, అజయ్ జోండలే, ఆరిఫ్, హేమంత్, రవీందర్, వినోద్, సాయి కుమార్, రాజ్ కుమార్, అజయ్, రాజేష్, అర్జున్, వరుణ్, సాయి, మారుతి, కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన పిఎసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** ఆశేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని బొటానికల్ గార్డెన్ నుండి మసీదు బండ వరకు రూ.1 ఒక కోటి రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను సిఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నిత్యం ట్రాఫిక్ రద్దీ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని,ట్రాఫిక్ కష్టాల నుండి గట్టెక్కించే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని,ప్రత్యామ్నాయ రహదారుల పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని,ట్రాఫిక్ రహిత సమాజం కోసం రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుంది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.బొటానికల్ గార్డెన్ నుండి మసీదు బండ వరకు నిత్యం వేలాది వాహనాలతో తీవ్ర రద్దీ ప్రాంతం అని,పాఠశాలలకు,కళాశాలలకు వెళ్ళే విద్యార్థులకు,ఆఫీస్ లకు వెళ్ళే ఉద్యోగస్తులకు,నిత్యం పని మీద వెళ్ళే వారికి తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి అని, ప్రజల ట్రాఫిక్ కష్టాలను గట్టెక్కించే విధంగా చర్యలు తీసుకుంటామని,ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని,నేటి తో ట్రాఫిక్ సమస్య తిరునని, ప్రజలకు ఉపశమనం లభించునని, రోడ్డు విస్తరణ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఎంతో మందికి ఉపశమనం లభించునని పీఏసీ చైర్మన్ గాంధీ గారు తెలియచేశారు .ఈ కార్యక్రమంలో సిఎంసి ఇంజనీరింగ్ విభాగం డిఈ ఆనంద్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చాంద్ పాషా,భూపేశ్వర్,భాస్కర్ రెడ్డి, బాలకృష్ణ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బి ఆర్ ఎస్ నాయకురాలు రజిత రెడ్డి జన్మదిన వేడుకలు



**ఉప్పల్,ఆగస్టు29,(ప్రజాజ్యోతి):** హబ్సిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు రజిత రెడ్డి కి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు హబ్సిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు రజిత రెడ్డి జన్మదిన సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హబ్సిగూడలోని ఆమె నివాసాని కి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగారజితరెడ్డి కి ఆయురారోగ్యాలు,సుఖ సంతోషాలు కలగాలని, భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని రజిత రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# శంషాబాద్ ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు

**చోరీ బైక్‌తో పట్టుబడ్డ వ్యక్తి**
**గోపాల్‌పురం పీఎస్‌లో బైక్ చోరీ కేసు నమోదు**



**రాజేంద్రనగర్, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ ఆర్‌జీఐఏ ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీల్లో చోరీకి గురైన ద్విచక్ర వాహనం పట్టుబడింది. శంషాబాద్‌లోని ఆర్‌జీఐఏ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఏపీ 09 సీవీ 5863 నంబర్ గల ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న వ్యక్తిని ఆపి వాహనానికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు. అయితే సదరు వ్యక్తి వద్ద వాహనానికి సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడంతో నడుస్తున్న వ్యక్తి పత్రాలను చూపించలేకపోయాడు. దీంతో పోలీసులు వాహనానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించగా, ఆ మోటార్ సైకిల్ హైదరాబాద్ సిటీ పరిధిలోని గోపాల్‌పురం పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 253/2023, ఐపీసీ సెక్షన్ 379 కింద నమోదైన దొంగతనం కేసులో చోరీకి గురైన వాహనంగా గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులకు సమాచారం అందించారు. అనంతరం అవసరమైన పత్రాలను స్వీకరించి, తదుపరి దర్యాప్తు, చట్టపరమైన చర్యల నిమిత్తం సదరు మోటార్ సైకిల్‌ను గోపాల్‌పురం పోలీస్‌స్టేషన్ పోలీసులకు అప్పగించారు.

# మేజర్ ధ్యాన్ చంద్ ఎక్సలెన్స్ అవార్డ్స్-26 ప్రదానం




**హైదరాబాద్, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) :** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో మేజర్ ధ్యాన్ చంద్ ఎక్సలెన్స్ అవార్డ్స్–2026ను ప్రొఫెసర్లు, ఫిజికల్ డైరెక్టర్లకు ముఖ్య అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్ట రెడ్డి హాజరై అందజేశారు. ముందుగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జస్టిస్ బి.చంద్రకుమార్, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొ.ఇటికల పురుషోత్తం ప్రసంగించారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత కె.సాయి బాబా, ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొ.కె.దీప్లా పాల్గొని అవార్డు గ్రహీతలు ప్రొ.బి.సురేష్ కుమార్, డా.కె.అనిత, డా.సి.సందీప్ రెడ్డి, డా.బట్టు వెంకన్న, డా.బి.ఆర్. నేత, డా.పుంజాల సుప్రియ, డా.వి.సిద్దార్థ, డా.ఆర్.మురళి, మేజర్ డి.జయసుధ, మేజర్ కె.వి.శివప్రసాద్, పొటెల్ శ్రీనివాస్ యాదవ్ లను సత్కరించారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాధుల మధుసూదన్, జంట నగరాల గుజరాతీ బ్రహ్మ సమాజ్ అధ్యక్షుడు తరుణ్ కుమార్ మేత, కార్యదర్శి డా.మొహమ్మద్ అక్తర్ అలీ, చీఫ్ కోఆర్డినేటర్ డా.రవితేజ, కోఆర్డినేటర్లు జి.వేణుగోపాల్, కె.రవీందర్, సూర్య పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో 22-ఏ జాబితా నుంచి నిజమైన ప్రైవేట్ ఆస్తుల తొలగింపు

**కలెక్టర్ హామీ.. ఆస్తి యజమానుల సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి**

**అల్వాల్, ఆగస్టు 29 ( ప్రజాజ్యోతి):** యు ఎల్ సి /22-ఏ నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చిన నిజమైన ప్రైవేట్ ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సానుకూలంగా స్పందించారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో యునైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్ (యూ-ఫెర్వాస్) కార్యవర్గ సభ్యులు, వివిధ కాలనీల =బౌా ప్రతినిధులు, బాధిత ఆస్తి యజమానులు శుక్రవారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. సీతారాంనగర్, బాలరాంనగర్, ఆదర్శ్‌నగర్, మల్లికార్జున్‌నగర్, కాకతీయనగర్, డిఫెన్స్ కాలనీ, జుపల్లి హోమ్స్ గేటెడ్ కమ్యూనిటీ, ఆర్.కె.పురం ఆఫీసర్స్ కాలనీ, ఈస్ట్ ఆనంద్‌బాగ్--శ్రీనగర్ కాలనీ, అల్వాల్--శ్రీధామ్ కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన ఆస్తి యజమానులు తమ టైటిల్, లింక్ డాక్యుమెంట్లతో పాటు వినతిపత్రాలను కలెక్టర్‌కు అందజేశారు. తమకు చెందిన నిజమైన ప్రైవేట్ ఆస్తులను 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి, చట్టబద్ధమైన యజమానులు ఆస్తులపై పూర్తి హక్కులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఆర్.కె.పురం ఆఫీసర్స్ కాలనీ, డిఫెన్స్ కాలనీతో పాటు సీతారాంనగర్‌లోని సర్వే నంబర్లు 109, 111కు సంబంధించిన దీర్ఘకాలిక టైటిల్ రికార్డులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రాలు, ఆధార పత్రాలను పరిశీలించిన కలెక్టర్.. సమర్పించిన సర్వే నంబర్లను పరిశీలించి, అర్హత ఉన్న నిజమైన ప్రైవేట్ ఆస్తులను 22-ఏ జాబితా నుంచి తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, రెండు రోజుల్లో తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. టైటిల్, లింక్ డాక్యుమెంట్ల ద్వారా యాజమాన్య హక్కులను నిరూపించగలిగితే, అలాగే ఖూజ చర్యల కింద సంబంధిత భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోకపోతే.. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం చట్టబద్ధమైన యాజమాన్య హక్కులు రక్షించబడతాయని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. నిజమైన ఆస్తి యజమానుల సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. 22-ఏ జాబితాలో ఆస్తులు చేర్చడం వల్ల చట్టబద్ధమైన యజమానులు ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని, సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

రజక సేవా సంఘానికి నిధులపై సానుకూల స్పందన

నేరేడ్మెట్ రామకృష్ణాపురానికి చెందిన తెలంగాణ రజక (దోబీ) సేవా సంఘం ప్రతినిధులు కూడా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిశారు. సర్వే నంబర్ 222లో కేటాయించిన 10 గుంటల స్థలంలో వాషింగ్ వర్క్‌షెడ్, బోర్‌వెల్ పంప్‌హౌస్, ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో బి.టి. శ్రీనివాసన్, రాఘవేంద్రరావు, అచ్యుత్‌రావు, గోపాల్‌రెడ్డి, మోహన్‌కుమార్, రఘుదేవ్, మహాపాత్ర, రఫీక్, నరేష్, రాము యాదవ్, డోలి రమేష్, శ్రీధర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, శోభన్‌బాబు, శివయాదవ్, రమేష్, చిందం శ్రీనివాస్, జె.కె.సాయి, రామకృష్ణ, కపిల్‌రావు, ఈశ్వరరావు, అనిల్‌రెడ్డి, శ్రీనివాస్, రజక సంఘం సభ్యులు కృష్ణ, కిషన్, శంకర్, రాములు, బాలరాజ్‌తో పాటు వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణలో నిర్లక్ష్యం సహించేది లేదు: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**అల్వాల్ ఆగస్టు 29 ప్రజా జ్యోతి** మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ జిల్లా కలెక్టర్లు శ్రీ ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్ , శ్రీ విజయేందర్ రెడ్డి ఐ ఏ ఎస్ , ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య గార్ల అధ్యక్షతన డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు, పోలీసు ఉన్నతాధికారులు, డీవీఎంసీ సభ్యులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఎస్సీ/ఎస్టీ కేసులకు సంబంధించిన బాధితులు, పిటిషన్‌దారులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపులను కఠినంగా అరికట్టాలని గతంలో జరిగిన పలు డీవీఎంసీ సమావేశాల్లో అధికారులకు స్పష్టంగా సూచించినట్లు తెలిపారు. ఎస్సీ/ఎస్టీ బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై ఎలాంటి జాప్యం చేయకుండా వెంటనే కేసులు నమోదు చేసి, సమగ్ర దర్యాప్తు చేపట్టాలని పలుమార్లు కోరినప్పటికీ కొన్ని అంశాల్లో ఆశించిన స్థాయిలో చర్యలు జరగకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఒకే వ్యక్తి పలుమార్లు తప్పుడు ఫిర్యాదులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న అంశాలను కూడా సీరియస్‌గా పరిగణించి సమగ్రంగా పరిశీలించాలని అధికారులను కోరారు. అల్వాల్‌కు చెందిన పద్మిని అజిత్ సాయి ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసును రీ-ఓపెన్ చేయాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ, దీనిపై తగిన చర్యలు తీసుకోకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు.

అలాగే, ఇటీవల లాల్‌గడి మలక్‌పేట్ మాజీ సర్పంచ్ చీదు శ్రీనివాస్ రెడ్డి ఇంటి ఆవరణలో దళిత నాయకుడు ఢిల్లీ పరమేష్ ఇచ్చిన ఎస్సీ/ఎస్టీ ఫిర్యాదుపై వెంటనే కేసు నమోదు చేసి సమగ్రంగా విచారణ చేపట్టాలని పోలీసు అధికారులను పలుమార్లు కోరినట్లు తెలిపారు. అయితే ఈ విషయంలో సరైన ఆధారాలు, సమాచారాన్ని అందించకపోవడంపై ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడం అధికారుల బాధ్యత అని, బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇటువంటి నిర్లక్ష్యపూరిత చర్యలు రాజ్యాంగ విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. గతంలో జరిగిన డీవీఎంసీ సమావేశాల్లో నమోదు చేసిన మినిట్స్‌ను పూర్తిగా పరిగణనలోకి తీసుకుని, పెండింగ్‌లో ఉన్న అంశాలపై స్పష్టమైన పురోగతి సాధించాలని, పెండింగ్ కేసులను నిరంతరం సమీక్షిస్తూ బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, బాధితులకు న్యాయం జరిగే వరకు తన వంతు కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ప్రతినిధులు వినోద్, రాంబాబు నాయక్, జిల్లా అధికారులు శంకర్, పోలీసు ఉన్నతాధికారులు గోపాలకృష్ణ, శంకర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, నరేష్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, డీవీఎంసీ జిల్లా స్థాయి సభ్యులు బొట్ల వెంకటేశ్వర్లు, అశోక్, చరణ్‌గిరి, ధనరాజ్ నాయక్, బాబురావు, ఎస్సీ/ఎస్టీ సంక్షేమ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు, ఎస్సీ/ఎస్టీ కేసులకు సంబంధించిన బాధితులు, పిటిషన్‌దారులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత వైద్య సేవలు

**అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని లయన్ డాక్టర్ రాజగోపాల్ రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ హైదరాబాద్ దక్కన్ ఆధ్వర్యంలో శ్రీనివాస ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఏకలవ్య పాఠశాల విద్యార్థుల కోసం శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శ్రీనివాస ఆసుపత్రి వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు అవసరమైన వైద్య సేవలను అందించడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో లయన్ బండారి ప్రభాకర్, లయన్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ హైదరాబాద్ దక్కన్ అధ్యక్షుడు లయన్ వెంకటేశ్వర్ రెడ్డి, కార్యదర్శి లయన్ మనీషా, లయన్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు. ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్, బోధనా, సహాయక సిబ్బంది అందించిన సహకారంతో వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.





# రేషన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీ

**బోయిన్‌పల్లిలో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్**



**బోయిన్‌పల్లి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బోయిన్‌పల్లిలో శనివారం జరిగింది. యాదవ్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. సెవెన్ టెంపుల్స్, సీతారామపురం, పెద్దతోకట్ట, బాపూజీనగర్, పెన్షన్ లైన్ ప్రాంతాల్లోని రేషన్ దుకాణాల పరిధిలో ఉన్న కార్డుదారులకు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా, పారదర్శకంగా అందించడమే స్మార్ట్ రేషన్ కార్డుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రేషన్ సరుకులతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హత మేరకు పొందేందుకు ఈ కార్డులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డీఎస్ఓ, ఏఎస్ఓలు, అధికారులు, రేషన్ డీలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# శిల్పారామములో సాంస్కృతిక ప్రదర్శన





**శేరిలింగంపల్లి,ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ నర్తనం సాంస్కృతిక ప్రదర్శన సిరి ఆర్ట్స్ ఇన్స్టిట్యూట్,సత్య కృష్ణ కూచిపూడి కళా నిలయం సంయుక్త ఆధ్వర్యంలో 'శ్రీకృష్ణ'నర్తనం పేరిట నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం శనివారం (ఆగస్టు 29, 2026) అత్యంత వైభవంగా జరిగింది. చిన్నారుల అద్భుతమైన నృత్య రూపకాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. శ్రీ కృష్ణ లీలల అద్భుత ఆవిష్కరణ చిన్నారులు తమ ప్రదర్శన ద్వారా శ్రీకృష్ణుని బాల్య లీలలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. చెరసాలలో శ్రీకృష్ణుని జన్మఘట్టం, గోవర్ధనగిరి ఎత్తడం, పలు పౌరాణిక ఘట్టాలను పరవశింపజేసే రీతిలో అభినయించారు. కంస వధతో కృష్ణుడి నర్తన కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా ముగిసింది. చిన్నారుల హావభావాలు, అభినయం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన బాల కళాకారులను రష్యన్ కల్చరల్ సెంటర్ డైరెక్టర్ అలెగ్జా దంపతులు మరియు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త శ్రీ తంగిరాల పురుషోత్తంవారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిన్నారుల కళా ప్రతిభను,వారిని తీర్చిదిద్దిన గురువుల కృషిని ఎంతగానో కొనియాడారు. శిల్పారామానికి విచ్చేసిన పర్యాటకులు,కళాభిమానులు ఈ కార్యక్రమాన్ని తిలకించి పరవశించిపోయారు. చిన్నారుల ప్రతిభను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

# కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ వెంటనే రద్దు చేయాలి: ఎం బి కృష్ణ యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్య అయిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, సెప్టెంబర్ 1, 2026 నాడు హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో లంచ్ అవర్ నిరసన ప్రదర్శనను నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ,హైదరాబాద్ జిల్లా నాయకులు ప్రకటించారు. ఈ ఆందోళన కార్యక్రమం గురించి అధికారికంగా సమాచారం అందించేందుకు, ఈరోజు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఓ జిల్లా మేజిస్ట్రేట్‌ను తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ, హైదరాబాద్ జిల్లా చైర్మన్ ఎస్.విక్రమ్ కుమార్ మరియు కన్వీనర్ ఎం.బి.కృష్ణ యాదవ్ నేతృత్వంలో సంఘం నాయకులు కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓస్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్‌తో పాటు, టీజీవోస్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఆశన్న, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సురేందర్ చారి, భరత్ కుమార్, కృష్ణమాచారి,వెంకటరమణారెడ్డి, రమేష్, శ్రీనివాస్, ఇమాన్యుల్ తదితర ప్రముఖ నాయకులు పాల్గొని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగుల భవిష్యత్తును అభద్రతాభావంలోకి నెట్టే సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసే వరకు ఉద్యోగులందరూ ఐక్యంగా పోరాడాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న తలపెట్టిన ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

# జుంటుపల్లి రామస్వామి దేవాలయంలో సామూహిక పారిశుధ్య సముదాయం ప్రారంభం

**యాలాల ఎంపీడీవో శ్రీనిజ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు**



**యాలాల ఆగస్టు 29) ప్రజా జ్యోతి** యాలాలమండలం జుంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ రామస్వామి దేవాలయంలో జిల్లాలోనే తొలిసారిగా స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్‌ను యాలాల ఎంపీడీవో శ్రీనిజ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.దేవాలయానికి వచ్చే భక్తులు,గ్రామ ప్రజలకు మెరుగైన పారిశుధ్య సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా ఈ సముదాయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రత,పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జుంటుపల్లి సర్పంచ్ వాణిశ్రీ, ఆలయ ఈఓ శాంత్ కుమార్,ఏపీవో జనార్ధన్, పంచాయతీ కార్యదర్శి లావణ్య,ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు శ్యాంసుందర్ రావు,అడ్వకేట్ పార్థసారథి రావు,అక్కంపల్లి,ర్యాలపేట్ లక్ష్మిరాములు, ఉపసర్పంచ్ రవీందర్ జుంటుపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,ఉపాధి హామీ ఈసీ శ్రవణ్ టీసీ నిలకంఠం టెక్నికల్ అసిస్టెంట్ ఉదయ్ రమేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు సెక్రటేరియట్ ముట్టడి రండి తరలి రండి

**వాల్ పోస్టర్ ఆవిష్కరణలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్**





**చౌడాపూం మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 29** : వికారాబాద్ జిల్లా కేంద్రంలో చౌడాపూర్ వెంకటేష్ అధ్యక్షతన కార్యక్రమం వికారాబాద్ జిల్లా,పరిగి మాలలకు విద్య,ఉద్యోగ అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నివారించడంతో పాటు,తమ హక్కుల పరిరక్షణ కోసం ఈ నెల 31న హైదరాబాద్‌లో నిర్వహించనున్న,మాలల చలో సెక్రటేరియట్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు నాయకులు పిలుపునిచ్చారు.జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు వికారాబాద్ జిల్లా కేంద్రంతో పాటు పరిగి నియోజకవర్గంలోని ఎన్నేపల్లి,పరిగి పట్టణ కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించారు.పరిగి ఆర్టీసీ డిపో సమీపంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం చలో సెక్రటేరియట్‌కు సంబంధించిన కరపత్రాలు,వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మాలలకు రాజ్యాంగబద్ధంగా,నిబంధనల ప్రకారం దక్కాల్సిన విద్యా, ఉద్యోగ అవకాశాలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆరోపించారు.మాలలకు కేటాయించిన 5 శాతం రిజర్వేషన్ అమలులోనూ అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 99లో రోస్టర్ పాయింట్ల కేటాయింపుపై తమకు తీవ్ర అభ్యంతరం ఉందని వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్ తెలిపారు.20 రోస్టర్ పాయింట్లలో మాలలకు రెండు పాయింట్లు కేటాయించి సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల అమలులో మాలల హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.మాలల విద్యా, ఉద్యోగ హక్కుల పరిరక్షణ కోసం ఆగస్టు 31న హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ వద్ద నిర్వహించనున్న చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి మాల విద్యార్థులు,నిరుద్యోగులు, ఉద్యోగులు,మేధావులు,యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.మాలల ఐక్యతను చాటిచెప్పేలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.అనంతరాములు మాట్లాడుతూ.మాలల సమస్యల పరిష్కారం కోసం జాతీయ మాల మహానాడు నిరంతరం పోరాటం చేస్తోందన్నారు.మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి మాల కుటుంబం నుంచి ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా గొంతు వినిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.అనంతరాములు,వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్,జిల్లా ఉపాధ్యక్షులు రాజు,అధికార ప్రతినిధి ఆర్.రాములు,సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎల్.శ్రీనివాసులు,సలహాదారు వసంత్ కుమార్, కోశాధికారి రత్నం రఘు,అడ్వకేట్ మల్లేష్,జ్ఞానేశ్వర్, బి.రవీందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్,నర్సింలు, కుదాన్‌పూర్,మాదారం గోపాల్,నర్సింలు, జిల్లా కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి చెల్లాపూర్ లక్ష్మణ్‌తో పాటు జిల్లా మాల మహానాడు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మించారు ఇంట్లోకి ప్రవేశించారు

**మహిళ మెడలోని బంగారం అపహరించిన మోసగాడు**
**పనిమనిషి భర్త ఘాతుకం వెలుగులోకి**
**అపస్మారక స్థితిలోకి వెళ్ళిన మహిళ**
**స్థానికుల ద్వారా పట్టణ పోలీసులకు ఫిర్యాదు**
**ఆసుపత్రికి తరలించిన స్థానికులు పరిశీలించిన పట్టణ సీఐ పరమేష్**



**తాండూరు ఆగస్టు 29 ప్రజా జ్యోతి:-** గతంలో పనిమనిషిగా పనిచేసిన ఓ మహిళ తన భర్తతో కలిసి ఆ ఇంట్లోకి ప్రవేశించారు ఆ ఇంటి యజమానిని నమ్మించారు. ఇంట్లో ఒంటరిగా ఉన్నట్లు గుర్తించిన మాజీ పని మనిషి భర్త ఇంటి యజమాని మెడలో ఉన్న బంగారు నల్లపూసల దండ, పుస్తెల తాడును అపహరించుకొని పరారయ్యారు. ఇట్టి విషయం శనివారం రోజు తాండూరు పట్టణంలోని బసవేశ్వర నగర్ లో వెలుగు లోకి వచ్చింది. ఉమాదేవి సుభాన్‌రెడ్డిల ఇంట్లో గతంలో ఇంటి పనులు చేసేందుకు బుజ్జమ్మ అనే మహిళా ఉన్నట్లు స్థానికులు చెప్పారు. కొంతకాలం క్రితమే ఆమె పని మానేసిందని చెప్పారు. పాత పరిచయంతో బుజ్జమ్మ భర్త మొగులప్ప ఇద్దరు శనివారం రోజు ఉమాదేవి ఇంటికి వెళ్లి అదును చూసి ఒంటరిగా ఉన్న ఉమాదేవిపై అకస్మాత్తుగా దాడికి పాల్పడి ఆమె మెడలో ఉన్న నల్లపూసల దండ, పుస్తెలతాడును బలంగా లాక్కొని అక్కడి నుంచి వెళ్లిపోయాడని చెప్పారు. జరిగిన ఘటనతో ఉమాదేవి మెడపై రక్తపు గాయాలు కావడంతో పాటు ఆ మహిళ తీవ్ర అస్వస్థతకు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు చెప్పారు. ఉమాదేవి కేకలు విన్న చుట్టుపక్కల మహిళలు అక్కడికి చేరుకుని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారని వివరించారు. విషయం తెలుసుకున్న పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేష్ పోలీసు సిబ్బంది తో రంగప్రవేశం చేసి ఘటపై ఆరా తీయగా బాధితురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలుసుకున్న పట్టణ సీఐ అక్కడికి చేరుకుని సమాచారాన్ని సేకరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగినట్లు చెప్పారు.



## పచ్చదనం కోసం శ్రీ వసుధైక



## ఫౌండేషన్ 'గ్రీన్ మిషన్ 2026'

**హైదరాబాద్** పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు లక్ష్యంగా శ్రీ వసుధైక ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'గ్రీన్ మిషన్ 2026' కార్యక్రమాన్ని నిర్వహించారు. "హవ్'ంౌశ్రీఖత్ టశీతీ ఖ దీవ్వతీ ౹శీఎశీతీతీశీష" అనే సందేశంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది 700 మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు ఫౌండేషన్ ప్రతిజ్ఞ చేసింది. ఘట్‌కేసర్‌లోని శ్రీ విద్యా విహార్ విద్యాసంస్థ, అన్నోజీగూడ ప్రాంతంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హెచ్ అండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సిఎస్ ఆర్ సహకారం అందిస్తోంది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఉదయ్, మీనాక్షి, సువర్చల తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో కనీసం ఒక మొక్కను నాటి, దానిని నిరంతరం సంరక్షించాలని వారు పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపు -- పర్యావరణ పరిరక్షణ -- భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవనం అనే లక్ష్యంతో చేపట్టిన 'గ్రీన్ మిషన్ 2026' ద్వారా సమాజంలో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## శ్రీ వెంకట చెన్నకేశవ స్వామికి జలాభిషేకం

**స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన గ్రామ సర్పంచ్ హేమలత లాల్ రెడ్డి**



**పెద్దేముల్ ఆగస్టు 29 ప్రజా జ్యోతి :-** పెద్దేముల్ మండలం ఘాజీపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకట చెన్నకేశవ స్వామి ఆలయం లో నూతన విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శనివారం రోజు స్వామి వారికీ గాజీపూర్ గ్రామ సర్పంచు పట్లోళ్ళ హేమలత లాల్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికీ జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మూడు రోజులపాటు జరిగే విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. అలాగే గ్రామంలో పాడిపంటలతో సుఖ సంతోషాలతో గ్రామ ప్రజలందరిపై మెండైన ఆశీర్వాదాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు నారాయణ రెడ్డి, గ్రామ ప్రజలతోపాటు పురోహితులు భక్తులు ఉన్నారు.

## కొడవళ్లతో మొక్కజొన్న పంట నాశనం.. రైతు కుటుంబానికి కన్నీళ్లే మిగిలాయి



**మోమిన్‌పేట్. ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోనిసైదలీపూర్ గ్రామంలో రైతు ఉద్దాల యేసయ్యకు చెందిన ఎకరం మొక్కజొన్న పంటను గుర్తుతెలియని వ్యక్తులు కొడవళ్లతో పూర్తిగా కోసి ధ్వంసం చేశారు. పంట చేతికొచ్చే సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో రైతు కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది. పొలానికి వెళ్లిన యేసయ్య పంట మొత్తం నేలకొరిగి ఉండటాన్ని చూసి గ్రామస్థులకు సమాచారం అందించారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా ఏఈఓ శ్రీనివాస్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రైతు కష్టపడి సాగు చేసిన పంటను ఇలా ధ్వంసం చేయడం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంట నష్టంతో తీవ్రంగా నష్టపోయిన తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతు కుటుంబం కోరుతోంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# గ్రామాల అభివృద్ధికి కేంద్రం పెద్దపీట

**చేవెళ్లకు రూ.5.46 కోట్ల ఎంపీ ల్యాడ్స్ నిధులు**
**రోడ్లు, డ్రైనేజీ, తాగునీటికి ప్రాధాన్యం**
**ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**





**చేవెళ్ల, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నిధులతో పెద్దపీట వేస్తున్నట్లు ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గానికి రూ.5.46 కోట్ల ఎంపీ ల్యాడ్స్ నిధులు కేటాయించినట్లు చెప్పారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర పనులకు నిధులను ప్రాధాన్యతగా వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు, రామన్నగూడ వార్డు, చేవెళ్ల మండలంలోని ఆలూరు, నాంచేరి గ్రామాల్లో ఎంపీ ల్యాడ్స్ నిధులతో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఎంపీ ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం, మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ అతేల్లి మనీషా అనంత్ రెడ్డి, పెద్దోళ్ల దయాకర్ ఆలూరు సర్పంచ్ భాగ్యమ్మ శేఖర్ గౌడ్, నాంచేరి సర్పంచ్ అశోక్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి మౌలిక వసతులు గ్రామాలే పట్టణాలకు పట్టుకొమ్మలని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి భారీగా నిధులు అందిస్తోందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, నిధులతో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుతున్నాయని చెప్పారు. ఎంపీ ల్యాడ్స్ నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా అత్యవసర అభివృద్ధి పనులకు వినియోగించాలని సూచించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ భవనాలు, పార్కులు తదితర పనులకు నిధులు వినియోగించవచ్చన్నారు. పనుల్లో నాణ్యత, పారదర్శకత పాటిస్తూ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. చేవెళ్ల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఎంపీ తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ఎంపీ ల్యాడ్స్ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రతి గ్రామం, ప్రతి వార్డులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని స్పష్టం చేశారు.
కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు అతేల్లి అనంతరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజ అగిరెడ్డి, కరికే మీనాక్షి సత్యనారాయణ, మంగలి కళ్యాణి యాదగిరి, కుంచం శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, శర్వలింగం, గోటూరి జయశంకర్‌గౌడ్, మద్దెల శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, బీఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యుడు సామ మాణిక్యరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కుంచం శ్రీనివాస్, అశోక్, ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రకాష్, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, జై సింహారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్యాలపై తిరుగుబాటు

**మోసపూరిత పాలనను ప్రజల్లో ఎండగడతాం**
**సెప్టెంబర్ 1 నుంచి 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు**
**మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**




**చేవెళ్ల, ఆగస్టు 29(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. చేవెళ్లలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలను మోసం చేసిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సెప్టెంబర్ 1న తెలంగాణ భవన్‌లో లోగో ఆవిష్కరణతో పాటు వారంరోజుల కార్యక్రమాలపై ప్రెస్‌మీట్ నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 2న ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాలపై నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు, బాకీ కార్డుల పంపిణీ, 420 అడుగుల ఫ్లెక్సీల ప్రదర్శనలు చేపడతామని చెప్పారు. సెప్టెంబర్ 3న వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, యూరియా కొరత, రైతు బీమా తదితర అంశాలపై రైతు సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు. సెప్టెంబర్ 4న వృద్ధులు, వికలాంగులు, మహిళలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, విద్యార్థినులకు స్కూటీల వంటి హామీల అమలుపై వంటావార్పు కార్యక్రమాలు చేపడతామన్నారు. సెప్టెంబర్ 5న ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అమలు కోసం విద్యార్థులు, యువతతో కలిసి ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు.
సెప్టెంబర్ 6న హైదరాబాద్‌లో తాగునీరు, వీధి దీపాలు, శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోరుతూ ఆటో ర్యాలీ నిర్వహిస్తామని, గ్రామాల్లో పారిశుధ్య సమస్యలపై నిరసనలు చేపడతామని చెప్పారు. సెప్టెంబర్ 7న జిల్లా, మండల ప్రజావాణి కేంద్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల అమలుపై వినతిపత్రాలు సమర్పిస్తామన్నారు. సెప్టెంబర్ 8న జిల్లా కేంద్రాల్లో ప్రెస్‌మీట్లు నిర్వహించి కార్యక్రమాల వివరాలను ప్రజలకు వివరిస్తామని వెల్లడించారు. సెప్టెంబర్ 10న ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు నిర్వహించే




నిరసన కార్యక్రమాలకు బీఆర్ఎస్ పూర్తి సంఘీభావం ప్రకటిస్తుందని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డీసీఎంఎస్ మాజీ అధ్యక్షుడు పట్లోళ్ల కృష్ణారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ దేశమోళ్ల ఆంజనేయులు, విజయర్య క్షత్రియ, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు లేఖ రాసిన రావల్కోల్ రైతులు

**111 సర్వే నంబర్లలో క్రషర్ ఏర్పాటును అడ్డుకోవాలని విజ్ఞప్తి**
**రెండు నెలలుగా దీక్ష చేస్తున్నా పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులపై ఆగ్రహం**

**మేడ్చల్, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రావల్కోల్ గ్రామంలో 111 సర్వే నంబర్లలో క్వారీ, క్రషర్ ఏర్పాటుపై వివాదం కొనసాగుతోంది. గ్రామ రైతులు, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ క్రషర్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ఉద్దేశించి రైతులు లేఖ రాయడం చర్చనీయాంశంగా మారింది.
గతంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామ ప్రజలు క్వారీ, క్రషర్ ఏర్పాటును వ్యతిరేకించారని రైతులు పేర్కొన్నారు. అయినప్పటికీ తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా పనులు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. క్రషర్ ఏర్పాటుతో వ్యవసాయం, పర్యావరణం, గ్రామ ప్రజల జీవన విధానంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తులు తమ స్వప్రయోజనాల కోసం గ్రామ భవిష్యత్తును పణంగా పెడుతున్నారని రైతులు ఆరోపించారు. ప్రజల అభిప్రాయానికి విలువ ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రషర్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత రెండు నెలలుగా శాంతియుతంగా దీక్షలు చేస్తున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 111 సర్వే నంబర్లలో క్వారీ, క్రషర్ ఏర్పాటుకు సంబంధించిన అనుమతులు, ప్రజాభిప్రాయ సేకరణ, భూముల స్వరూపం, పర్యావరణ నిబంధనలపై అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని రైతులు కోరారు. తమ ఆందోళనను పరిగణనలోకి తీసుకుని చట్టబద్ధమైన పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.



# 31న "హలో మాల చలో సెక్రటేరియట్ "

**ఉప్పల్,ఆగస్టు29,ప్రజాజ్యోతి** డా.. అల్లిబిల్లి మహేందర్ తెలంగాణ గవర్నమెంట్ ఉత్సవాల కమిటీ కో -చైర్మన్ ఓ జాతీయ మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు విద్యా,ఉద్యోగ, రంగంలో మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని నివారించేశీదు కు రోస్టర్ విధానాన్ని సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూజాతీయ మాల మహానాడు తెలంగాణ అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు ఈనెల 31 తేదీన "హలోమాల చలో సెక్రటేరియట్ "కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి మాల కుటుంబం నుండి విద్యార్థులు,యువకులు, పెద్దలు, అందరూ స్వచ్ఛందం గా బయటికి వచ్చి ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసి మాలల హక్కులను కాపాడుకోవాలని పిలుపునివ్వడం జరిగింది.




# అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

**రాఖీతో వెల్లివిరిసిన పోలీసుల ఆత్మీయ అనుబంధం**
**పోలీస్ బృందానికి రాఖీలు కట్టిన మహిళా కానిస్టేబుల్**
**శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఐ విఠల్**







**బషీరాబాద్, ఆగస్టు 29, ప్రజాజ్యోతి:** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుల్ నర్సమ్మ ఎస్ఐ విఠల్‌తో పాటు హెడ్ కానిస్టేబుల్ అశోక్, అనిల్ కుమార్ ,నాగేంద్రయ్య, రమేష్, బాల్‌రాజ్ , జయరాం,తదితర పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ విఠల్ మాట్లాడుతూ రాఖీ పండుగ ప్రేమ, ఆప్యాయత, సోదరభావానికి ప్రతీక అని అన్నారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ఒకరికొకరు సహకరించుకుంటూ కుటుంబ సభ్యుల్లా ఆత్మీయంగా మెలగడం అభినందనీయమన్నారు. సమాజంలో మహిళలు, బాలికల భద్రతకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.అనంతరం ఎస్ఐ విఠల్ పోలీసు సిబ్బందికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ వేడుకలతో పోలీస్‌స్టేషన్‌లో ఆత్మీయ వాతావరణం నెలకొంది.

# తమ్ముళ్లకు రాఖీ కట్టి ఆప్యాయత చాటుకున్న అక్క సుస్మిత

**మోమిన్‌పేట్, ఆగస్టు 29: (ప్రజా జ్యోతి)** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను దుర్గం చెరువు గ్రామంలో అక్కాతమ్ముళ్లు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దుర్గం చెరువు గ్రామానికి చెందిన సుస్మిత, తన తమ్ముళ్లకు ప్రేమానురాగాలతో రాఖీలు కట్టి, వారి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ తమ్ముళ్లకు రాఖీ కట్టిన సుస్మిత, అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే ప్రేమ, ఆప్యాయత, అనుబంధం ఎప్పటికీ చెక్కుచెదరకుండా ఉండాలని అన్నారు. తమ్ముళ్లు కూడా అక్క ఆశీస్సులు తీసుకుని, జీవితాంతం ఆమెకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుస్మిత భర్త ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. రాఖీ పండుగ కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలను మరింత పెంపొందిస్తుందని, అన్నాచెల్లెళ్ల బంధం ఎంతో పవిత్రమైనదని అన్నారు. రాఖీ కట్టే ఈ సంప్రదాయం కుటుంబ విలువలకు, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. రాఖీ పండుగ సందర్భంగా సుస్మిత తమ్ముళ్లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించడంతో కుటుంబంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ దృశ్యం పలువురిని ఆకట్టుకుంది.



# ఆదర్శ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**క్రీడలతోనే మానసిక ఉల్లాసం**
**క్రీడల్లో ఓటమి చెందుతే నిరాశతో కృంగిపోరాదు**
**ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బ్యూలా**





**బంట్వారం 29 (ప్రజా జ్యోతి):** క్రీడలతోనే మానసిక ఉల్లాసం క్రీడల్లో ఓటమి చెందిత నిరాశతో కృంగిపోరాదని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బ్యూలా అన్నారు, మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా జాతీయ క్రీడ దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బ్యూలా మాట్లాడుతూ,,,, జాతీయ హాకీ క్రీడ అభివృద్ధికి ధ్యాన్ చంద్ చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు, క్రీడలు విద్యార్థుల శరీరక ఆరోగ్యానికి తోడ్పడమే కాకుండా క్రమశిక్షణ పట్టుదల వంటి విలువలను పెంపొందిస్తాయని అన్నారు, ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ఫిజికల్ డైరెక్టర్ రామకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ స్వరూప, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# 31న వికారాబాద్‌లో సదరం క్యాంపు

**దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి**
**బషీరాబాద్ సెక్రటరీ బాలకృష్ణ**



**బషీరాబాద్, ఆగస్టు 29, ప్రజాజ్యోతి:** దివ్యాంగుల కోసం ఈ నెల 31న వికారాబాద్ పట్టణంలో సదరం క్యాంపు నిర్వహించనున్నట్లు బషీరాబాద్ సెక్రటరీ బాలకృష్ణ తెలిపారు. బషీరాబాద్ మండలం అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని ఎస్ఏపీ కాలేజ్, రాజీవ్ కాలనీ వద్ద ఉదయం 9 గంటలకు సదరం క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే దృష్టిలోపం ఉన్న దివ్యాంగుల కోసం వికారాబాద్ పాత ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాండ్ సమీపంలో పెట్రోల్ బంక్ ఎదురుగా ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అర్హులైన దివ్యాంగులు ఉదయం 9 గంటలకు సంబంధిత కేంద్రాలకు చేరుకుని సదరం క్యాంపు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సెక్రటరీ బాలకృష్ణ కోరారు.

# రైతు వేదికలో 'పొలిటికల్ ఫైట్'..

రైతు సమావేశంలో రాజకీయ వేడి

ఎమ్మెల్యే--చైర్మన్ మధ్య మాటల యుద్ధం

రైతుల కోసం క్రెడిట్ ఎవరిది? షాబాద్‌లో నేతల మధ్య హాట్ డిబేట్

రైతుల కోసం ఎవరు ఎక్కువ చేశారన్న అంశంపై వాగ్వాదం..

కొద్దిసేపు వేడెక్కిన షాబాద్ రైతు వేదిక

గత ప్రభుత్వాల పనులపై మాటల యుద్ధం



**షాబాద్ ఆగస్టు 29 (ప్రజాజ్యోతి )** షాబాద్ రైతు వేదికలో శనివారం నిర్వహించిన మిషన్ ఫర్ ఆత్మనిర్భర్త ఇన్ పల్సెస్ (పీూచ్‌పీ)--2026--27 కార్యక్రమం కొద్దిసేపు రాజకీయ వాగ్వాదానికి వేదికగా మారింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి మధ్య రైతుల సంక్షేమం, గత ప్రభుత్వాల పనితీరుపై మాటల తూటాలు పేలాయి.సభలో ముందుగా మాట్లాడిన ఎలుగంటి మధుసూదన్ రెడ్డి.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం పలు పథకాలు, రాయితీలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో రైతులకు ఇలాంటి ప్రోత్సాహకాలు పెద్దగా అందలేదని ఆయన వ్యాఖ్యానించారు.

**ఎమ్మెల్యే కాలే యాదయ్య స్పందన**

మధుసూదన్‌రెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే కాలే యాదయ్య స్పందిస్తూ.. గత ప్రభుత్వాలు రైతుల కోసం ఏమీ చేయలేదని చెప్పడం సరికాదన్నారు. తాను గత 13 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా కొనసాగుతూ రైతు వేదికల నిర్మాణం, సబ్సిడీ పథకాలు, వ్యవసాయ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. గత ప్రభుత్వం రైతుల కోసం చేపట్టిన పనులను విస్మరించడం సరికాదని పేర్కొన్నారు.
ఈ క్రమంలో ఇద్దరి మధ్య కొద్దిసేపు వాగ్వాదం కొనసాగింది. సభలో ఉన్న కొందరు నాయకులు కూడా స్పందించడంతో పరిస్థితి కొంత ఉద్రిక్తంగా మారింది. అనంతరం పెద్దలు, నాయకులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగి కార్యక్రమం యథావిధిగా కొనసాగింది.

**రైతు కార్యక్రమంలో రాజకీయ వేడి**

రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజకీయ విభేదాలు బహిర్గతం కావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. రైతులు, వ్యవసాయ అధికారులు ఈ పరిణామాన్ని ఆసక్తిగా గమనించారు. ఈ ఘటన స్థానిక రాజకీయ వర్గాల్లోనూ చర్చకు దారితీసింది.
అనంతరం అధికారులు కంది పంట సాగుపై రైతులకు శిక్షణ ఇచ్చి, అవసరమైన ఇన్‌పుట్‌లను పంపిణీ చేశారు. రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించి అధిక దిగుబడులు సాధించాలని అధికారులు సూచించారు.

# దివ్యాంగుల 'సమర శంఖారావం'.. సర్కారుపై సమరభేరి!

రూ.6 వేల పెన్షన్ హామీ ఏమైంది?

బకాయిలు విడుదల చేయాలి.. హక్కులు కాపాడాలి

ఎల్బీనగర్‌లో గళమెత్తిన దివ్యాంగులు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రుల ధ్వజం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** దివ్యాంగుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఎల్బీనగర్ వేదికగా 'సమర శంఖారావం' మోగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపిస్తూ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.జాతీయ వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, వివిధ దివ్యాంగుల సంఘాల నాయకులు, కార్యకర్తలు, దివ్యాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.

**'రూ.6 వేల హామీ ఏమైంది?'**

ఎన్నికల ముందు దివ్యాంగులకు నెలకు రూ.6 వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని ఎందుకు అమలు చేయడం లేదని నాయకులు ప్రశ్నించారు. పెన్షన్ బకాయిలు పేరుకుపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దివ్యాంగుల జీవనానికి ఆసరాగా నిలవాల్సిన పెన్షన్‌ను సకాలంలో అందించకపోవడం అన్యాయమన్నారు.

**బీఆర్ఎస్ హయాంలో ప్రాధాన్యం: నేతలు**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేశామని నాయకులు పేర్కొన్నారు. రూ.500గా ఉన్న దివ్యాంగుల పెన్షన్‌ను రూ.4,016కు పెంచడంతోపాటు రిజర్వేషన్లు పెంచామని, దివ్యాంగుల హక్కుల చట్టం అమలుకు చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం హామీలు ఇవ్వడానికే పరిమితమైందని విమర్శించారు.

**బకాయిలు తక్షణమే చెల్లించాలి**

రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షలకుపైగా ఉన్న దివ్యాంగులకు సంబంధించిన పెన్షన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని సభలో డిమాండ్ చేశారు. రూ.6 వేల పెన్షన్ హామీని అమలు చేయడంతోపాటు దివ్యాంగులకు ఇచ్చిన ఇతర హామీలను కూడా తక్షణమే నెరవేర్చాలని కోరారు. దివ్యాంగుల హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నాయకులు అన్నారు.

**న్యాయం జరిగే వరకు పోరాటం**

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదని నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దివ్యాంగులకు న్యాయం జరిగే వరకు 'సమర శంఖారావం' కొనసాగుతుందని ప్రకటించారు.

# సర్వే నంబర్ 151లో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు

నిర్మాణాలు కొనసాగిస్తే క్రిమినల్ కేసులు

దీప్తిశ్రీనగర్‌లోని చెరువు సర్కారీ శికం భూమిపై రెవెన్యూ అధికారుల చర్య

తెలంగాణ భూఆక్రమణ చట్టం--1905 కింద కేసులు తప్పవన్న తహసీల్దార్

నిర్మాణాన్ని తొలగించి మొత్తం భూమిని స్వాధీనం చేసుకోవాలని 'జనం కోసం' డిమాండ్






**శేరిలింగంపల్లి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ భూమిలో బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడితే చూస్తూ ఊరుకునేది లేదని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. హఫీజ్‌పేట్ పరిధిలోని దీప్తిశ్రీనగర్ సర్వే నంబర్ 151లో బై నంబర్లతో నిర్మిస్తున్న భవనం వద్ద ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ స్థలం చెరువు సర్కారీ శికం భూమిగా పేర్కొంటూ, నిర్మాణ పనులు కొనసాగిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ కమ్ తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి ఆదేశాలతో భవనానికి ఏర్పాటు చేసిన బ్యానర్‌లో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటున్నట్లు ప్రకటించారు .ఎవరైనా భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించినా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగించినా తెలంగాణ భూఆక్రమణ చట్టం--1905 ప్రకారం న్యాయపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ప్రభుత్వ బోర్డు పెట్టారు.. నిర్మాణాన్ని తొలగించేదెప్పుడు?ప్రభుత్వ భూమిగా గుర్తించిన స్థలంలో ఇప్పటికే బహుళ అంతస్తుల నిర్మాణం ఎలా మొదలైందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పునాదుల దశలోనే అడ్డుకోవాల్సిన రెవెన్యూ, మున్సిపల్ అధికారులు భవనం అంతస్తులు పెరిగే వరకు ఎందుకు పట్టించుకోలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయడం మంచి పరిణామమే అయినప్పటికీ, కేవలం బ్యానర్‌తో సరిపెడతారా? నిర్మాణాన్ని తొలగించి భూమిని పూర్తిగా స్వాధీనం చేసుకుంటారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బోర్డు ఏర్పాటు చేసిన తర్వాత కూడా రాత్రివేళల్లో లేదా సెలవు రోజుల్లో పనులు కొనసాగకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. 12020374 గజాల భూమిని కాపాడాలి.సర్వే నంబర్ 151లోని 12020374 చదరపు గజాల పూర్తి చెరువు సర్కారీ శికం స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిలో చేపట్టిన నిర్మాణాన్ని వెంటనే తొలగించి, స్థలం చుట్టూ శాశ్వత కంచె ఏర్పాటు చేయాలని కోరారు.రెవెన్యూ అధికారులు కబ్జాదారులతో దోబూచులాడడం మానుకోవాలని ఆయన హెచ్చరించారు. ఒకవైపు ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేసి, మరోవైపు నిర్మాణాన్ని అలాగే వదిలేస్తే ప్రజల్లో అనుమానాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని స్పష్టం చేశారు.ఆక్రమణకు సహకరించిన వారిపైనా విచారణ జరపాలి.ప్రభుత్వ రికార్డుల్లో చెరువు సర్కారీ శికంగా ఉన్న భూమికి బై నంబర్లు ఎలా వచ్చాయి? నిర్మాణానికి అనుమతులు ఎవరు ఇచ్చారు? విద్యుత్, నీటి కనెక్షన్లు మంజూరయ్యాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.భవన యజమానులతోపాటు నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి పట్టించుకోని సంబంధిత అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలని కోరుతున్నారు. రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డుతో ఆగకుండా నిర్మాణాన్ని తొలగించి, పూర్తి స్థలాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటారా లేదా అన్నది ఇప్పుడు కీలకంగా మారింది.

## అయ్యప్ప గురుస్వామి ముదిగొండ చంద్రశేఖర్ కన్నుమూత

భక్తి మార్గంలో చిరస్మరణీయ సేవలు.. గురుస్వామిగా విశిష్ట గుర్తింపు





**బోయిన్‌పల్లి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):**గుడిమల్కాపూర్‌కు చెందిన ప్రముఖ అయ్యప్ప గురుస్వామి, ప్రభుత్వ ఉద్యోగ విరమణ పొందిన ముదిగొండ చంద్రశేఖర్ (86) శనివారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో కన్నుమూశారు.కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.అయ్యప్ప భక్తి మార్గంలో ప్రత్యేక స్థానం 1940 సెప్టెంబర్ 25న జన్మించిన చంద్రశేఖర్ ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించి పదవీ విరమణ పొందారు. అనంతరం అయ్యప్ప స్వామి భక్తిలో నిమగ్నమై, గురుస్వామిగా అనేక సంవత్సరాల పాటు భక్తులకు మార్గనిర్దేశం చేస్తూ సేవలందించారు.అయ్యప్ప పూజా కార్యక్రమాల్లో ఆయన అందించిన సేవలు భక్తుల మన్ననలు పొందాయి.చంద్రశేఖర్ మృతి వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అయ్యప్ప భక్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతితో శారదనగర్ కాలనీ,గుడిమల్కాపూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.ఆదివారం అంత్యక్రియలు చంద్రశేఖర్ అంత్యక్రియలు ఆదివారం ఉదయం 10 గంటలకు విజయనగర్ స్మశాన వాటికలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.నివాసం: శారదనగర్ కాలనీ, గుడిమల్కాపూర్.

## జర్నలిస్టులు ఏఐ మాయలో పడొద్దు..

మానవ విచక్షణకు ప్రత్యామ్నాయం కాదు



**ముందడుగు హైదరాబాద్**: కృత్రిమ మేధస్సు (ఏఐ) విస్తరిస్తున్న కొద్దీ తప్పుడు, వక్రీకరించిన సమాచార వ్యాప్తి కూడా పెరుగుతోందని, ఈ సవాలును ఎదుర్కొనేందుకు జర్నలిస్టులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఫ్యాక్ట్‌చెకింగ్ సాధనాలతో నిరంతరం అప్‌డేట్ కావాలని సీనియర్ జర్నలిస్టు, టెక్నాలజీ నిపుణుడు ఉడుముల సుధాకర్ రెడ్డి సూచించారు.
సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం గూగుల్, డాటా లీడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఐ ప్రొవెనెన్స్ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏఐ ద్వారా రూపొందించిన లేదా మార్చిన ఫొటోలు, వీడియోలు, ఆడియోలు, సమాచారాన్ని గుర్తించి ధృవీకరించే విధానాలను జర్నలిస్టులకు వివరించారు. "ఏఐని వృత్తిపరమైన సహాయకుడిగా ఉపయోగించాలి.. కానీ మానవ విచక్షణకు ప్రత్యామ్నాయంగా భావించకూడదు" అని సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఏఐ వ్యవస్థలు కొన్నిసార్లు వాస్తవం లేని సమాచారాన్ని సృష్టించే అవకాశం ఉందని, వీటినే 'హాల్యూసినేషన్స్' అంటారని తెలిపారు.
ఏఐ ఇచ్చిన సమాచారాన్ని యథాతథంగా నమ్మి వార్తలు రాయడం ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యమైన ప్రతి అంశాన్ని స్వతంత్రంగా ధృవీకరించడంతో పాటు, అవసరమైతే పలు ఏఐ మోడళ్లు, విశ్వసనీయ మానవ వనరుల ద్వారా క్రాస్‌చెక్ చేయాలని సూచించారు. ఇప్పటివరకు జర్నలిస్టులు, విద్యార్థులు సహా 10,000 మందికి పైగా వ్యక్తులకు ఫ్యాక్ట్‌చెకింగ్, ఏఐ బాధ్యతాయుత వినియోగంపై శిక్షణ ఇచ్చినట్లు సుధాకర్ రెడ్డి తెలిపారు. మీడియా సంస్థల సంపాదకీయ ప్రమాణాలను కాపాడే తుది బాధ్యత జర్నలిస్టులదేనని పేర్కొన్న ఆయన.. నిరంతర అభ్యాసం, ఫ్యాక్ట్‌చెకింగ్ నైపుణ్యాలు, స్వీయ కేస్‌స్టడీల ద్వారా డీప్‌ఫేక్‌లు, తప్పుడు సమాచారం, వక్రీకరించిన కంటెంట్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చన్నారు. కార్యక్రమం అనంతరం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎస్. విజయ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల,ఉపాధ్యక్షులు ఏ. రాజేష్ , అత్తలూరి అరుణ, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్ తదితర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వనం నాగరాజు, దయ్యాల అశోక్, కస్తూరి శ్రీనివాసులు సుధాకర్ రెడ్డిని సన్మానించి అభినందించారు.

## ప్రజలకు అందుబాటులో లేని జీపీఓ!

కార్యాలయంలో ఉండరు ఫోన్ చేసినా స్పందించరు

అంతారం జీపీఓపై ప్రజల్లో అసంతృప్తి



**తాండూరు ఆగస్టు 29, ప్రజా జ్యోతి:–** వికారాబాద్ జిల్లా తాండూరు మండల రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జీపీఓ నర్మదా వ్యవహారశైలిపై అంతారం, తదితర గ్రామాల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారి మండల కార్యాలయంలో అందుబాటులో ఉండడం లేదని, అత్యవసర పనుల నిమిత్తం ఫోన్ చేసినా కూడ స్పందించడం లేదని వారు ఆరోపిస్తున్నారు.రెవిన్యూ పంచాయతీ ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జిపిఓ ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో భూములు, కులం, ఆదాయం తదితర ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన దరఖాస్తులపై సకాలంలో స్పందించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రజలు తీసుకొచ్చిన దరఖాస్తుల పరిశీలన, అవసరమైన సంతకాల విషయంలో కూడ జాప్యం జరుగుతుండటంతో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిపిఓ నిర్లక్ష్యం కారణంగా మాకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. ఇట్టి విషయంపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా జీపీఓ విధులపై పర్యవేక్షణ పెంచాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. శనివారం రోజు కార్యాలయంలో అందుబాటులో లేక కాళీ కుర్చీ దర్శనమిస్తుంది. అదేవిధంగా పై అధికారులు చెప్పిన కూడ జిపిఓ వినిపించుకోవడం లేదని పలువురు చర్చించుకుం టున్నారు.